# పనులు వేగంగా పూర్తి కావాలి




మంత్రి దయాకర్‌రావు

2లో..

**రంజాన్ వేళలు**

ఇఫ్తార్

సా॥ 06 : 34

సహర్

ఉ॥ 04 : 34




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

శుక్రవారం14, ఏప్రిల్, 2023 | 16 పేజీలు



# గుండె జరభద్రం



ప్రభాతవార్త ప్రతినిది,
జయశంకర్ భూపాలపల్లి


- ఆకస్మాత్తుగా నిలిచిపోతున్న హృదయ స్పందన
- యువతలో పెరుగుతున్న గుండె వ్యాధులు
- ఉన్నట్టుండి గాల్లో కలిసిపోతున్న ప్రాణాలు
- మారిన జీవనశైలి, ఆహార అలవాట్లు, దుర్వ్యసనాలే ప్రధాన కారణం
- పోస్ట్ కోవిడ్ పరిణామాలు కూడా ఓ కారణమే
- వ్యాక్సిన్ కారణంగా గుండెపోటు రాదంటున్న వైద్య నిపుణులు
- తగినంత వ్యాయామం, నిద్రతో పాటు మంచి అలవాట్లతో నివారించవచ్చని సూచన

మీరు తగినంతగా నిద్రపోతున్నారా..?లేకపోతే గంటల తరబడి ల్యాప్‌టాప్ ముందో, టీవీల ముందో కూర్చుంటున్నారా..? నిరంతరం సెల్‌ఫోన్ వాడకం చేస్తున్నారా..? అయితే ఆలోచించుకోండి.. యువతలో ఆకస్మీక గుండెపోటు ఘటనలు ఎక్కువవుతున్న నేపథ్యంలో మన అలవాట్లలో మార్పులు చేసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. మంచి ఆహారంతో పాటు తగినంత నిద్ర కూడా ముఖ్యమేనని వారు అంటున్నారు. అందరూ అనుకుంటున్నట్లుగా ఆకస్మిక గుండెపోట్లకు కోవిడ్ వ్యాక్సిన్ కారణం కాదని, మారిన జీవన అలవాట్లు, మాదక ద్రవ్యాలు, మద్యపానం అతిగా తీసుకోవడం వంటి అలవాట్లే కారణమని అంటున్నారు. అదేవిధంగా మితిమీరిన వ్యాయామం, అవసరం లేకపోయినా యాంటీ బయాటిక్స్ వినియోగించడం కూడా గుండెపోటుకు దారి తీస్తుందని వైద్య నిపుణులు స్పష్టం చేస్తున్నారు.



2లో..

# కంచె.. చేను మేస్తే ఎలా?



- కేసిఆర్ లక్ష్యానికి దూరంగా ..
- నిర్లక్ష్యంగా అధికారుల పనితీరు ..?
- అవినీతికి అడ్డాగా .. మారిన పీఆర్
- ఉపకార్యనిర్వాహక ఇంజనీరింగ్ కార్యాలయం ..?
- ఇంజనీరింగ్ అధికారులతో అంటకాగుతున్న కిరణ్, రమణాకర్ గుట్టుపై నోరు విప్పని అధికారులు ..?
- వార్త రాసిన విలేకరులపై కొందరి జులుం ..

ములుగు జిల్లా, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలనే కృతనిశ్చయంతో మారుమూల పల్లెల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తూ బంగారు తెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా కోట్ల రూపాయల నిధులు మంజూరు చేస్తున్నారు. ఆదివాసీ ప్రాంతమైన ములుగు జిల్లాపై ప్రత్యేక శ్రద్ధతో మారుమూల పల్లెలకు రహదారులు విస్తరింప చేయాలని రహదారుల నిర్మాణానికి కోట్ల రూపాయలు వెచ్చిస్తున్నారు.

వివరాలు 2లో..

# మేడారంలో కొబ్బరి బెల్లం కొట్లాట



- కలెక్టర్ కృష్ణఆదిత్య చెంతకు చేరిన సమస్య
- ఒక వర్గంపై మరొక వర్గం ఫిర్యాదులు






వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి



16లో







# గుండె జరభద్రం

(మొదటి పేజీ తరువాయి..)

ఆకస్మాత్తుగా గుండెపోటుతో కుప్పకూలి మృతి చెందుతున్న ఘటనలు అలజడి రేపుతున్నాయి. వీరిలో ఎక్కువగా యువకులు ఉండటం ఆందోళన కలిగించే అంశం. యువకులే కాదు..ఇంటర్, స్కూల్ విద్యార్థులు కూడా గుండెపోటుతో మరణిస్తున్నారు. ఇటీవల కాలంలో ఓ ఉపాధ్యాయురాలు, ఒక ఏఎన్ఎం, మరికొంత మంది యువకులు ఇలా అనేకమంది అనేక చోట్ల గుండెపోటుతో కుప్పకూలి మరణించారు.

**గుండెపోటు కేసులు ఇలా ఎందుకు పెరుగుతున్నాయి..?**

ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్న ఇది. మన జీవన అలవాట్లు, ఆహారపు అలవాట్లు, ఒత్తిడి ఇవన్నీ మన ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. వీటిలో నిద్రలేమి కూడా ఒక కారణమని చెబుతున్నారు. అవును..తగినంత సమయం విశ్రాంతి తీసుకోకపోవడం వల్ల ఆరోగ్యంపై ప్రభావం పడుతోందని డాక్టర్లు అంటున్నారు. ఫిట్‌గా ఉండటం అంటే సైజ్ జీరోనో లేకపోతే 6ప్యాక్ బాడీనో కాదని..ఫిట్‌నెస్ అంటే మానసిక ఆరోగ్యం, తగిన నిద్ర కూడా అని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొంతకాలంగా గుండెపోటుతో ఉన్నట్టుండి కుప్పకూలిపోతున్న సంఘటనలు అనేకం ఉన్నాయి. అలాంటి వారు నిద్రలేమితో ఉండటం, ఇది గుండె పనితీరుపై ప్రభావం చూపుతోందని వైద్య నిపుణులు అంటున్నారు. వ్యాపింగ్ కూడా ఆకస్మిక గుండెపోటుకు కారణం అవుతోందని చెబుతున్నారు. సిగరెట్ అలవాటును మాన్చుకునేందుకు కొంతమంది వ్యాపింగ్‌ను ఆశ్రయిస్తున్నారు. దీని వల్ల సైడ్ ఎఫెక్ట్స్ ఉంటున్నాయని కొంమంది వైద్యుల వాదన. దైనందిన జీవితంలో అనూహ్య మార్పులు, క్రమరాహిత్యం(ఇర్రెగ్యులారిటీ) యువతలో ఆకస్మిక గుండెపోటుకు కారణం అవుతోందని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఎలాంటి గుండె సంబంధిత వ్యాధులు లేనివారు, ఆరోగ్యంగా ఉన్నవారు సైతం హార్ట్ ఎటాక్‌కు గురవుతున్నారని అంటున్నారు.

**యువకుల్లో గుండె జబ్బులు పెరగడానికి ప్రధాన కారణాలు..**

ఇటీవల యువతలో గుండెపోటు పెరిగేందుకు గల ప్రధాన కారణాలను వైద్యులు తెలియజేస్తున్నారు. నిద్రలేమి, ధూమపానం, అతిగా మద్యం సేవించడంతో పాటు వ్యాపింగ్, ఒకటే జీవనశైలి అంటే ఎక్కువ సేపు టీవీ చూడడం, కంప్యూటర్ ముందు ఉండడం, డ్రైవింగ్ చేయడం, వీడియో గేమ్స్ ఆడడంతో పాటు మితిమీరిన వ్యాయమం వంటివి కారణాలుగా ఉన్నాయి. వీటితో పాటు తీరిక లేకుండా లైవ్‌షక్టలు చేయడం కూడా ఒకారణంగా ఉంటుంది. అదేవిధంగా జబ్బులు తగ్గేందుకు వినియోగించే మాత్రలలో ముఖ్యంగా యాంటిబయోటిక్స్, స్టెరాయిడ్స్ ఎక్కువగా తీసుకోవడం గుండె పనితీరుపై ప్రభావం చూపుతోంది. క్రమరహిత హృదయ స్పందనకు కారణం అవుతోంది. వీటికి తోడు వంశపారపర్యంగా వచ్చే డయాబిటిస్, అధిక రక్తపోటు కారణాలుగా ఉంటున్నాయి. కోవిడ్-19 అనంతరం సైడ్ ఎఫెక్ట్స్ కారణంగా కొంతమంది గుండెపోటుకు గురవుతున్నారు. అయితే ఇటీవల సామాజిక మాధ్యమాల్లో వస్తున్న విధంగా వ్యాక్సిన్ గుండెపోటుకు కారణం కాదని, వ్యాక్సిన్ ప్రభావం కేవలం 8వారాల పాటే ఉంటుందని వైద్యులు స్పష్టం చేస్తున్నారు.

**గుండెపోటు లేదా కార్డియాక్ అరెస్ట్**

గుండెపోటు, కార్డియాక్ అరెస్ట్ ఒకే విషయం అని ఊహించలేము. అయితే, వీటిలో ఒకటి మరొకదానికి దారితీస్తోంది. ఈరెండు పదాలు తరచూ పరస్పరం మార్చుకుంటాయి కానీ వాటికి వేర్వేరు అర్థాలు ఉన్నాయి. గుండెపోటు అంటే ఆక్సీజన్ అధికంగా ఉన్న రక్తం గుండెకు రాకుండా నిరోధించే ధమిన నిరోధించబడిన పరిస్థితి. ఇది గుండె యొక్క కణజాలం యొక్క మరణానికి దారితీస్తోంది. ఇది నిరోధించిన ధమని ద్వారా సరఫరా చేయబడుతుంది. చికిత్స ఆలస్యం అయినప్పుడు, వ్యక్తికి గుండెపోటు రావచ్చు.

**గుండెపోటు యొక్క సాధారణ లక్షణాలు..**

ఛాతినొప్పి, ఛాతీలో బిగుతుగా ఉండడం, దిగువ దవడ, మెడ, కుడి చేయి వెనుక, పొత్తి కడుపులో నొప్పి, శ్వాస ఆడకపోవడం, గుండెపోటు జరగడానికి ముందు లక్షణాలు. చాలా గంటలు, రోజులు లేదా వారాల ముందు క్రమగా ఎక్కువ సేపు ప్రారంభమవుతాయి. పురుషుల్లో సంకేతాలు, లక్షణాలు మహిళల్లో ఉన్న వాటికి భిన్నంగా ఉండవచ్చు.

**తీసుకోవాల్సిన తక్షణ చర్యలు ఏమిటి..?**

పైన పేర్కొన్న లక్షణాలతో ఒక వ్యక్తిని చూసినప్పుడు ఈక్రింది విషయాలను గుర్తుంచుకోవాలి. లక్షణాలను గుర్తించిన వెంటనే సమీప ఆసుపత్రికి చేరుకోవడానికి అత్యవసర నంబర్‌కు కాల్ చేయండి. వీలైతే ఆస్ప్రిరిన్ నమలండి, మింగండి. దయచేసి మీకు ఆస్ప్రిరిన్ అలెర్జీ లేదని తనిఖీ చేయండి. మీవైద్యుడు ఇంతకముందు మీకు సూచించినట్లయితే నైట్రోగ్లిజరిన్ తీసుకోండి. మీరు గుండెపోటుతో ఉన్న వ్యక్తితో ఉంటే, మీరు కార్డియోపల్మోనరి(సీపీఆర్)తో పునరుజ్జీవనాన్ని ప్రారంభించవచ్చు. అయితే యువత తమ జీవనశైలి మార్చుకోవాలని, వ్యసనాలకు దూరంగా ఉండాలని వైద్య నిపుణుల సూచనగా ఉంది. ముఖ్యంగా తీసుకునే ఆహారం పట్ల కూడా అవగాహన కలిగి ఉండడం గుండెపోటు నివారణలో కీలక అంశంగా ఉండడం గమనార్హం.

# పనులు వేగంగా పూర్తి కావాలి



**దేవరుప్పుల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :**

దేవరుప్పుల మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుంది, ఆయా అభివృద్ధి కార్యక్రమాలు వేగంగా పూర్తి కావాలని ప్రజలకు ఆయా పథకాలు అందేలా కృషి జరగాలి, ప్రజాప్రతినిధులు అధికారులు సమన్వయంతో పనిచేయాలని మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు చెప్పారు. ప్రభుత్వానికి మంచిపేరు తెచ్చేలా కృషిచేయాలని హితవుపలికారు. గతంలో గ్రామాలు ఏ విధంగా ఉండేవి ఇప్పుడు ఏవిధంగా అభివృద్ధి చెందాయో వివరించారు. గ్రామాల్లో పల్లెప్రగతి వైకుంఠధామ, నర్సరీలు,తడి పొడి చెత్త గ్రామాల్లో చెత్త తీసుకెళ్లడానికి ట్రాక్టర్లు ఇలా అనేకమైనటువంటి గ్రామానికి సంబంధించిన పనులు కేసీఆర్ ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, జడ్పీటీసీ పల్లి భార్గవి సుందరం రెడ్డి, వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో రవీందర్, ఏపీవో శ్రీనివాస్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కోఆప్సన్ సభ్యులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మేడారంలో కొబ్బరి బెల్లం కొట్లాట

**పూజారుల సమస్యలు పరిష్కారించాలని తహశీల్దార్‌కు కలెక్టర్ ఆదేశం**

**పూజారులంతా తహశీల్దార్ చెంతకు వచ్చినా కొలిక్కిరాలేదు**

**చెట్ల కిందనే ఎండోమెంట్ ఈవోతో చర్చలు**



**తాడ్వాయి, ప్రభాతవార్త :**

దేవతలకు మొక్కుల్లో భాగంగా భక్తులకు అమ్ముకునే కొబ్బరి బెల్లం కోసం పూజారుల మధ్య కొట్లాట తయారైంది. ఈ విషయం కాస్తా తార స్థాయికి చేరుకుంది. అంతర్గతంగా జరుగుతున్న ఈ తతంగం గొడవకు దారి తీసి ఆరేండ్ల కాలంగా తెర వెనుక నడుస్తున్న ఈ వ్యవహారం కాస్తా .. ఫిబ్రవరిలో జరిగిన మినీ మేడారం తరువాత బహిర్గతమైంది. సమ్మక్క పూజారులు 11 మంది స్థానికులు కలిసి దేవస్థానం ఎదుట కొబ్బరికాయలు, బెల్లం అమ్ముకుంటున్నారు. గడిచిన పదేండ్లుగా ఈ అమ్మకాలపై ఎవరి దృష్టి పడలేదు. కేజీ బెల్లం రూ.50 నుండి రూ.70 వరకు అమ్మేది. 6 దుకాణాల నుండి 16 షాపుల వరకు పెరిగాయి. పూజారులే కాకుండా గ్రామంలో నివసించే ఇతర వాళ్ళు కూడా అమ్మకాలు చేసేది. బెల్లం ధర ఏకంగా 100కు పెరిగింది. అంతర్గతంగా అమ్మకాలు కొంతకాలం నుండి నడుస్తున్నాయి. మరికొన్ని షాపుల్లో కేజీ బెల్లం రూ.70కే అమ్మేది. సంపాదన పెరగడంతో సమ్మక్క పూజారుల్లో మరొక వర్గం పెరిగింది. బీఎస్ఎన్ఎల్ శాఖలో పనిచేస్తున్న మరొక వ్యక్తి నేను సిద్దబోయిన వంశస్తుడిని పూజారి అని కోర్టులో పిటీషన్ వేశాడు. విచారించిన కోర్టు వాటా ధనం వస్తుందని ప్రభుత్వం సిఫార్సు చేసింది. ఈ క్రమంలోనే కొబ్బరి బెల్లం అమ్మకాలలో సగం కావాలని మళ్ళీ కోర్టుకెక్కాడు. ఈ విషయం కాస్తా .. విషంగా మారింది. ఎన్నడూ లేని నువ్వు పూజారివి అని, కొబ్బరి బెల్లం దుకాణాలు కావాలని పిటీషన్ వేయడం కోర్టు కాలం అంతా వృధా చేయడం అని చివాట్లు పెట్టింది. ఎటూ కుదరకపోవడం చిలికి చిలికి గాలి వాన అలే పూజారుల మధ్య ముదిరింది. చిన్న జాతర అనంతరం పూజారులు రెండు వర్గాలు అయ్యి గుడి వద్దనే కొట్టుకున్నారు. మొక్కుల్లో వాటాధనం కావాలని అనడంతో మరొక వర్గం గేట్లకు తాళాలు వేశారు. ఈ సమస్య ఇంతటితో పోకుండా కొబ్బరి బెల్లం అమ్మకాల దాక వచ్చింది.

**సమస్యను పరిష్కరించమని తహసిల్దార్‌కు కలెక్టర్ ఆదేశం**

సమ్మక్క సారలమ్మ గోవిందరాజు, పగిడిద్దరాజు, బయ్యక్కపేట పూజారులంతా కలిసి తాడ్వాయి చేరుకుని తహసిల్దార్‌ను సంప్రదించెను. పూజారులు సంఘం అధ్యక్షుడు సిద్ధబోయిన జగ్గారావు, చందా రఘుపతి ఆధ్వర్యంలో వచ్చి చర్చించారు. ఈ విషయం అంతా జిల్లా కలెక్టర్ ఒకరోజు ముందుగానే తనకు చెప్పారని తహసిల్దార్ ములకనూరి శ్రీనివాసరావు పూజారులతో చెప్పారు. ఇరువర్గాల మధ్య జరుగుతున్న కొబ్బరిబెల్లం అమ్మకాల కొట్లాటను పరిష్కరించమని చెప్పినట్లు తెలిపారు. బీఎస్ఎన్ఎల్ లక్ష్మణరావు, దీనిలో సగం వాటా కావాలని గొడవ పెడుతూ కోర్టుకు వెళ్ళడం జరుగుతుంది. పూర్వం నుండి ఐదుగురు పూజారులకే ఈ దుకాణాల అమ్మకాలు ఉండేది. ఈ మధ్యకాలంలో అమ్మకం దారులు పెరగడంతో గొడవ జరుగుతుందని ముందే గ్రహించి సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో అందరిని పిలిపించి మాట్లాడారు. వారినికి ఒక ఐదుగురు అమ్ముకోమని తీర్మాణించగా అందుకు ఒప్పుకొని దుకాణాలు అమ్ముకుంటున్నారు. తామంతా చర్చించుకుని తీర్మానించుకున్నామని తెలిపారు. ఇందులో రెండవ వర్గం వాళ్ళు లేరని చెప్పారు. కావాలనే లక్ష్మణరావు మరో వర్గాన్ని తయారు చేసి గొడవలు సృష్టిస్తున్నారు. సమ్మక్క పూజారులు బయ్యక్కపేట పూజారులు సారలమ్మ పూజారులు తహసిల్దార్ దృష్టికి తెలిపారు. అంతేకాకుండా ఇప్పుడు వాటాధనం ఇవ్వమంటే తాము ఎలా ఇస్తామని, ఇవ్వడం కుదరదని పూజారులు తేల్చి చెప్పారు.

**ఇదే విషయాన్ని తీర్మాణం చేసి ఇస్తే ప్రభుత్వానికి పంపిస్తా ..**

ఇప్పుడు ఐదుగురు పెద్ద పూజారులకే కొబ్బరిబెల్లం అమ్మకాలకు అర్హులని, రెండవ వర్గానికి చెందిన వారు లేరని పూజారుల సంఘం అధ్యక్షుడు జగ్గారావు ఆధ్వర్యంలో తీర్మాణం రాసిస్తే ప్రభుత్వానికి పంపిస్తామని, ఎండోమెంట్ కార్యనిర్వహణాధికారి రాజేందర్ అన్నారు. తాడ్వాయిలో చెట్ల కింద పూజారులతో కలిసి ఈ విషయంపై చర్చించారు. విషయాన్నంత ఈవో ఎదుటనే చర్చించి శుక్రవారం విషయం మొత్తం మేడారంలో ఐదుగురం కలిసి తీర్మానం చేసి ఇస్తామని తెలిపారు. కార్యక్రమంలో పూజారులు చందా గోపాలరావు, సారలమ్మ పూజారులు కాక సారయ్య, కిరణ్, పగిడిద్దరాజు పూజారులు పెనక వెంకన్న, సమ్మక్క పూజారులు ముక్కెర కృష్ణ, సిద్దబోయిన మునేందర్, సిద్ధబోయిన కృష్ణ, గోవిందరాజు పూజారులు, పాక వెంకటేశ్వర్లు, ఎండోమెంట్ సూపరింటెండెంట్స్ క్రాంతికుమార్, రాజేశ్వరరావు, తదితరులు ఉన్నారు.

# కంచె .. చేను మేస్తే ఎలా?

(మొదటి పేజీ తరువాయి..)

అయితే ఏటూరునాగారం మండలం కేంద్రంలో ఉన్న ఉప కార్యనిర్వాహక ఇంజనీర్ కార్యాలయం, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ ఏటూరునాగారం కేంద్రంగా పనిచేస్తున్న ఒక ఉన్నత ఉద్యోగి నిర్లక్ష్యపు పనితనానికి దర్శనంగా నిలుస్తున్న సంఘటన ఇది. తన శాఖ ఆధ్వర్యంలో జరిగే పనులకు తానే పెద్ద దిక్కుగా ఉండి ప్రతి పనిలో నాణ్యతకు రాజీ పడకుండా పనులు చేయాల్సిన ఆ అధికారే కమీషన్‌లకు మరిగి ప్రతి పనిలో చేయి చాస్తూ ఎటువంటి అర్హత లేని వ్యక్తులతో నిర్మాణ పనులు పర్యవేక్షించడానికి నియమించిన సంఘటనతో నిర్మాణ పనులు నాణ్యత లోపించి నాసిరకంగా దర్శనమిస్తున్నాయని ప్రజా సంఘాలు ఆరోపిస్తున్నాయి. విధి నిర్వహణలో అంకిత భావంతో పనిచేయని ఈ అధికారుల తీరుని ఉన్నత విద్యావంతులు విమర్శిస్తున్నారు. కాంట్రాక్టర్ దగ్గర కమీషన్‌లు కమిషన్ రూపంలో దండుకున్న సొమ్ముతో కొంత వీరికి నెల వారి జీతభత్యాలు కింద ఇస్తున్నారని సామాజిక స్పృహ కలిగిన యువత ఆరోపిస్తున్నారు. పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం ఉద్యోగులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కమీషన్‌ల కోసం కక్కుర్తి పడి కాంట్రాక్టర్‌లతో కుమ్మక్కై నాసిరకం నిర్మాణాలకు పూనుకుని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యాన్ని నీరు కారుస్తున్నారు. కొందరు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ విభాగం అధికారులు అక్రమ ధనార్జనే లక్ష్యంగా చేసుకుని కేసీఆర్ ఆశయాలకు తూట్లు పొడుతున్నారు. ఏటూరునాగారం మండల కేంద్రంలో ఉన్న ఉపకార్యనిర్వహక ఇంజనీరింగ్ కార్యాలయం, పంచాయతీరాజ్ సబ్ డివిజన్ ఏటూరునాగారం కేంద్రంగా జరుగుతున్న నాసిరకంగా నిర్మాణాలు జరుగుతున్న అక్రమాలపై గత మూడు రోజులుగా రాస్తున్న వార్త కథనాలకు అవినీతి అధికారి గుండెల్లో గుబులు రేగినట్టుంది. స్థానికంగా ఉన్న విలేకరులపై బెదిరింపులకు పూనుకునే పక్షంలో సదరు విలేకరులు తమ వార్త రాసిన అంశాలపై పూర్తి ఆధారాలతో ప్రత్యక్షంగా వారికి చూపించగా .. కొందరు కాంట్రాక్టర్‌లు అప్పులు చేసి మరి ఈ పనులు చేస్తున్నాం .. మా పొట్ట కొట్టవద్దంటూ వేడుకోవడం కొసమెరుపు..

# చీఫ్ విప్ పై నాయిని తప్పుడు ప్రచారంపై సిపికి కార్పొరేటర్ల ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ**

హన్మకొండ జిల్లా డిసిసి అధ్యక్షుడు నాయిని రాజేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర చీఫ్‌విప్ వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు దాస్యం వినయ్ భాస్కర్‌పై చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తూ వరంగల్ కమిషనర్ రంగనాథ్‌కు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ బిఆర్ఎస్ కార్పొరేటర్లు, డివిజన్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు ఫిర్యాదు చేశారు. అనంతరం హన్మకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కార్పొరేటర్లు మాట్లాడుతూ దాస్యం వినయ్ భాస్కర్ పై ఆధారాలు లేకుండా తప్పుడు ప్రచారం చేస్తే సహించేది లేదని, నాయిని రాజేందర్ రెడ్డి యొక్క అక్రమాలకు, చట్ట వ్యతిరేక పేక ఆట బాగోతలను, కాంగ్రెస్ హయంలో ఇందిరమ్మ ఇళ్లలో చేసిన అక్రమాలను వసూళ్లను ప్రజలకు తెలిపే విధంగా చేస్తాం అని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. అదేవిధంగా చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని వరంగల్ పోలీస్ కమిషనర్‌ను కోరారు.

# బతుకుదెరువుకోసం వెళ్లి అనంతలోకాలకు

బచ్చన్నపేట, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన వ్యక్తి బతుకుదెరువుకోసం పోయి అనంత లోకాలకు తరలివెళ్లిన ఘటన ఖమ్మం జిల్లా గొల్లపూడి మండలం మర్లపాడు గ్రామంలో చోటుచేసుకుంది. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం బసిరెడ్డిపల్లి గ్రామానికిచెందిన గ్రామ స్తుడైన కుక్కసావు ఆంజనేయులు(45) మరి కొంతమందితో కలిసి హార్వెస్టర్‌తో వరికోత కొరకు వారం రోజుల క్రితం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్టీఆర్ జిల్లాలోని గంపలగూడెం మండలంలోని గొల్లపూడి గ్రామానికి వెళ్లి వరికోత మిషన్ ఏజెంట్ చల్లా కృష్ణ ఇంట్లో ఉండి చుట్టుపక్కల ఊళ్లలో రైతుల పొలాల్లో హార్వెస్టర్ వరికోత కోస్తున్నారు. ఈ క్రమంలో రోజు మాదిరిగానే గురువారం రోజున ఉదయం కుక్కసావు ఆంజనేయులుతో పాటు మా గ్రామస్తులైన అన్నబోయిన రాజు, గడిబంద శ్రీను, బాగోతు ప్రశాంత్‌పై ఆవుల రంజిత్ కలిసి గొల్లపూడి గ్రామానికి సమీపమున గల ఖమ్మం జిల్లా కల్లూరు మండలంలోని మర్ల గ్రామానికి దగ్గరలో గల ఎన్ఎస్‌పీ సాగరు కాలువలో స్నానం చేసిన అనంతరం కుక్కసావు ఆంజనేయులు కల్వర్టుమెంటు మోరీపై బట్టలు ఉతికే క్రమంలో మోరీపై పట్టిన పాకు కాలు జారి ప్రమాదవశాత్తు సాగరు కాలువలో పడిపోయి నీటి ఉధృతికి ఒకేసారి అండర్టన్నెల్ (సొరంగం) లోకి కొట్టుకవెళ్లగా అతన్ని కాపాడేందుకు ఎంతప్రయత్నించినా ఆంజనేయులు మునిగి పోయి ఊపిరాడక మరణించాడని తెలిపారు. మృతుడికి భార్య, ముగ్గురు చిన్నపిల్లలు ఉన్నారు.



# నేరాలు-దారుణాలు

## ఆర్టీసీ కండక్టర్ బలవన్మరణం

నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త నర్సంపేట పట్టణానికి చెందిన ఆర్టీసీ తొర్రూర్ డిపో కండక్టర్ రేసు శ్రీనివాస్,స్టాఫ్ నెం.650634 గురువారం ఇంట్లో ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.గతంలో ఆరోగ్యం బాగోలేక విధులు నిర్వహించనందున ఐదు నెలల క్రితం తొర్రూర్ డిపో అధికారులు శ్రీనివాస్‌ను ఉద్యోగం నుండి తొలగించారు.దీంతో ఆర్థిక పరిస్థితితో పిల్లల చదువులు,కుటుంబ పోషణ భారమయ్యింది.దీంతో మనస్థాపానికి గురైన శ్రీనివాస్ నర్సంపేట వరంగల్ రోడ్డులోని అద్దె ఇంట్లో ఎవరూ లేని సమయంలో గురువారం ఉదయం ఉరేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు.మృతుడికి భార్య సావిత్రి, పెళ్లి కావలిసిన కుమారుడు అరవింద్, కుమార్తె అంజలి ఉన్నారు.మృతిడి స్వస్థలం తొర్రూరు మండలం సోమారం గ్రామం.




# స్నేహితుని ఇంట్లో దొంగతనం

**- పోలీసులకు చిక్కిన నిందితుడు - రూ.10లక్షలు స్వాధీనం**

జనగామ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త : చెడు స్నేహాలకు అలవాటుపడి స్నేహితుడి ఇంట్లోనే నమ్మకద్రోహానికి పాల్పడి చోరీచేసిన సంఘటన జనగామ జిల్లాలో చోటుచేసుకుంది. ఈసంఘటనపై గురువారం జనగామ డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెస్ట్‌జోన్ డీసీపీ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ భవాని నగర్‌కు చెందిన వంశీ తన ఇంట్లో దాచిపెట్టిన రూ.10లక్షలు దొంగతనానికి గురయ్యాయని పోలీసులకు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. ఈక్రమంలో జనగామ బస్టాండ్‌లో దొంగతనానికి పాల్పడిన వ్యక్తి జనగామ జిల్లా బచ్చన్నపేట గ్రామానికిచెందిన సందెల రాజేష్ అలియాస్ రాజు అనుమానాస్పదంగా కనబడడంతో పోలీసులు తనిఖీల క్రమంలో రాజేష్ వద్ద పోలీసులకు పదిలక్షల రూపాయలు లభించాయి. దీంతో పోలీసులు రాజేష్‌ను లోతైన దర్యాప్తు చేయగా అసలైన సంఘటన బయటపడిందని డీసీపీ తెలిపారు. రాజేష్ రియల్ ఎస్టేట్ వ్యాపారంలో డబ్బులు సక్రమంగా రాకపోవడంతో చెడుస్నేహాలకు అలవాటుపడి భవానినగర్‌లో నివాసం ఉంటున్న తన స్నేహితుడు వంశీ ఇంట్లో ఉన్న 10లక్షల రూపాయలను గుర్తించిన రాజేష్ తనస్నేహానికి నమ్మకద్రోహం చేసి వంశీ ఇంటితాళం వేసిన సమయాన్ని గుర్తించి రాత్రివేళ వంశీ ఇంటితాళం పగులగొట్టి పదిలక్షల రూపాయలు దొంగతనానికి పాల్పడినట్లు డీసీపీ తెలిపారు. ఈమేరకు నిందితుడిని అరెస్టుచేసి పదిలక్షల రూపాయలను, నిందితుడిని కోర్టులో హాజరు పర్చడం జరిగిందని తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా చేధించిన జనగామ ఏసీపీ దేవేందర్‌రెడ్డి బృందం సీఐలు శ్రీనివాస్, నాగబాబు,ఎస్ఐలు రఘుపతి, సృజన్, సల్మాన్‌పాషా, ఏఎస్ఐ శ్రీనివాసరాజు, కానిస్టేబుళ్లు కె.మహేష్, టి.రామన్న, బి.కరుణాకర్, కె.అనిల్‌కుమార్, కిరణ్‌కుమార్, సాగర్, సురేష్‌ను డీసీపీ సీతారాం అభినందించారు.




## బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి పార్టీ ఇన్సూరెన్స్ చెక్కును అందించిన ఎమ్మెల్యే పెద్ది



నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ప్రమాదవశాత్తు మరణించిన బిఆర్ఎస్ కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షల పార్టీ చెక్కును ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అందించారు.బిఆర్ఎస్ అంటే భరోసా, బిఆర్ఎస్ అంటే భద్రత, బిఆర్ఎస్ అంటే సుస్థిర పాలన.గురువారం నర్సంపేట మండలం ముత్తోజీపేట గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం తీసుకున్న రాయిశెట్టి మల్లయ్య అనే కార్యకర్త ప్రమాదశాత్తు మరణించగా బిఆర్ఎస్ పార్టీ ద్వారా మంజూరైన రూ.2 లక్షల చెక్కుని అతని కుటుంబ సభ్యులకు గురువారం క్యాంపు కార్యాలయం నందు ఎమ్మెల్యే అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గౌరవ ముఖ్యమంత్రి కేసీఆర్ ముందస్తు చూపుతో కార్యకర్తల కుటుంబాల్లో ఏదైనా జరగరానిది జరిగితే వారి కుటుంబ సంక్షేమం పై వడొద్దని,పార్టీలో సాధారణ సభ్యత్వమైన,క్రియాశీల సభ్యత్వమైన సభ్యులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి రూ.2 లక్షల భీమా సౌకర్యం కల్పించారు.పార్టీపరంగా కార్యకర్తల సంక్షేమ విషయంలో సభ్యత్వం తీసుకున్న వారూ ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి ఇన్సూరెన్స్ చెల్లించడంలో బిఆర్ఎస్ పార్టీ భారతదేశంలోనే ముందు వరుసలో ఉంది.ఎలాంటి పైరవి లేకుండా కేవలం సభ్యత్వం తీసుకున్నటువంటి,అన్ని కులాలకు చెందిన కార్యకర్తలకు లాభం పొందే విధంగా దీని రూపకల్పన చేయడం జరిగిందన్నారు.ప్రత్యేక చొరవతో బిఆర్ఎస్ పార్టీ నుండి సభ్యత్వ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డికి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు, మండల కో ఆప్షన్ సభ్యులు, మాజీ ఎంపిటిసి, క్లస్టర్ బాధ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతు ఉత్పత్తిదారుల కేంద్రాన్ని సందర్శించిన కాశ్మీర్ బృందం

చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త మండల కేంద్రంలో ఉన్నటువంటి అక్షయ రైతు ఉపకరణాల అద్దె కేంద్రాన్ని ఇతర రాష్ట్రాల బృందం అధికారులు గురువారం సందర్శించారు. చెన్నారావుపేట నెక్కొండ మండలాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉపకరణాల అద్దె కేంద్రం ఎంతో విజయవంతంగా కొనసాగుతుంది. ఈ మేరకు కేంద్రాన్ని సందర్శించేందుకు అధికార బృందం ఎంతో ఆసక్తి కనబరిచారు. ఈ మేరకు ఒరుగల్లు మండల సమాఖ్య నుండి జమ్ము కాశ్మీర్‌లోని లద్దాక్ కార్గిల్ ప్రాజెక్టులో పనిచేస్తున్న అధికారుల బృందం చెన్నారావుపేటకు చేరుకుంది. అద్దె ఉపకరణాల కేంద్రం ఎలా పనిచేస్తుంది. నిర్వాహణ బాధ్యులు ఎలా ఉన్నాయో వారు సమగ్రంగా పరిశీలించి తెలుసుకున్నారు. ఈ బృందాన్ని ఉద్దేశించి మండల సమైఖ్య ఏపిఎం ఈశ్వరయ్య పలు సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఏర్పాటు చేసిన ఈ కేంద్రం ఎంతో విజయవంతం అయిందన్నారు. 219 సెంటర్లలో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉందన్నారు. తక్కువ ధరలకే రైతులకు విలువైన పనిముట్లు అందుబాటులో ఉన్నాయన్నారు. దీంతో రైతులకు ప్రయోజనమే కాక కేంద్రానికి లాభాలు వస్తున్నాయన్నారు. ఇందుకు సమాఖ్య స్పూర్తి మహిళల ఐక్యతో ఎంతో ఉందన్నారు. ఇవే కాకుండా సమైక్య ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ప్రభుత్వ సహకారంతో మహిళలు ఎంతో శ్రమిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని కార్యక్రమాలు చేపట్టబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్గిల్ ఎస్‌పిఎం అంకూష్‌కుమార్, అభిషేక్ కుమార్, ఓంకార్, సునిల్‌కుమార్, రసూల్, మీనాక్షి, ఆసియాతో పాటు పిహెచ్‌సి మేనేజర్ బోల్ల ఐలయ్య, అధ్యక్షురాలు కద్దూరి హైమ తదితరులు ఉన్నారు.

## ఎద్దుపొడిచి యువకుడు మృతి



కేసముద్రం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త ఎద్దు పొడిచి తీవ్రంగా గాయపడిన యువకుడు ఆసుపత్రికి తరలిస్తుండగానే మృతి చెందిన సంఘటన మండలంలోని కోరుకొండపల్లి గ్రామంలో గురువారం జరిగింది. గ్రామ మాజీ సర్పంచ్ కుమారుడైన భానుప్రసాద్ (19) గురువారం తమకున్న రెండు ఎడ్లను వ్యవసాయబావి వద్దకు తోలుకు వెళుతున్న క్రమంలో ఒక ఎద్దు అతనిని పొడిచింది. తీవ్రంగా గాయపడిన భానుప్రసాద్‌ను వెంటనే 108లో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలోనే మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. కాగా ఈ విశయం తెలుసుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కోరుకొండపల్లికి చేరుకొని భానుప్రసాద్ మృతదేహం వద్ద నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. రూ.10వేల ఆర్థికసాయమందించారు. ఎమ్మెల్యే వెంట జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, సత్యనారాయణరావు, నజీర్‌అహ్మద్, దుర్గేష్, ప్రవీణ్, హరీష్, రవీందర్‌రెడ్డిలు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కౌన్సిలర్



నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త పట్టణంలోని 10వ వార్డులో మద్దెల వెంకటేష్ అనారోగ్యంతో అకాల మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను స్థానిక కౌన్సిలర్ నాగిశెట్టి పద్మ ప్రసాద్ పరామర్శించి మృతి పట్ల ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మామిడాల బిక్షపతి, నాగిశెట్టి ప్రవీణ్, వస్తం ఎల్లస్వామి, వస్తం కృష్ణ, మారపెల్లి అశోక్, అడెపు రవీందర్, మహేందర్, ఆనందం, గుగులోతు గణేషన, చిన్నయ్య, సత్యం, రాజు, శ్రీను తదితర వార్డు ప్రజలు పాల్గొని సంతాపం తెలియజేశారు.

## భవన నిర్మాణ పనులు పరిశీలన



దుగ్గొండి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త మండల కేంద్రానికి చెందిన జ్యోతి నూతన భవన నిర్మాణ పనుల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్నారు. గురువారం డైరెక్టర్ ఆఫ్ టౌన్ కంట్రీ ప్లానింగ్ అధికారి రత్నకుమారి భవన నిర్మాణ పనుల స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు కొలతల ప్రకారం చేపట్టాలన్నారు. నిర్మాణం చేపట్టే ముందు తప్పకుండా అనుమతులు తీసుకోవాలన్నారు. పలు సూచనలు సలహాలు ఇచ్చారు. గ్రామ పంచాయతీ సిబ్బంది రాంబాబు ఉన్నారు.




## శంకరాంపల్లిలో ఉపాధి పనులు ప్రారంభం

*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



మండలంలోని శంకరాంపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో గురువారం మహత్మా గాంధీ ఉపాధి హామీ పథకం పనులను ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ పనులు జరిపించే ప్రదేశంలో ఉపాధి సిబ్బంది, ఉపాధి కూలీలతో కలిసి టెంకాయ కొట్టి పనులను ప్రారంభింపజేశారు. ఈకార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధి టెక్నికల్ అసిస్టెంట్ రవి తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఆధ్వర్యంలో బలగం సినిమా ప్రదర్శన

*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



మండలంలోని శంకరాంపల్లి గ్రామంలో సర్పంచ్ అంగజాల అశోక్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి బలగం సినిమాను ప్రదర్శింపజేపించినట్లు తెలిపారు. నేటి సమాజంలో మానవ సంబంధాలను కండ్లకు కట్టినట్లు ప్రదర్శించిన సినిమాను గ్రామంలో సర్పంచ్ ఆధ్వర్యంలో తిలకించేలా చేసినందుకు గాను సర్పంచ్ అశోక్ కుమార్‌ను గ్రామస్థులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు భువనగిరి శ్రీకాంత్, ముక్కెర తిరుపతి, కందునూరి రంజిత్, రెడ్డిపెల్లి, గాదె రంజిత్, అంగజాల ఓదేలు, కోటపర్తి శ్రీనివాస్, బండారి మల్లేష్, బేకు సంతోష్, చిగురు రవి, గాదె చంద్రయ్య, యువకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కాటారంలో పోస్టుమార్టం గది నిర్మాణాన్ని చేపట్టాలి

**-మంత్రి హరీష్ రావుకు విన్నవించిన నారాయణ రెడ్డి**

*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

కాటారం మండలం ఐదు మండలాలకు ప్రధాన కూడలి అయినటువంటి మండలంలో పోస్టుమార్టం(మార్చురీ) లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, పిఏసిఎస్ ఛైర్మన్ చల్ల నారాయణ రెడ్డి రాష్ట్ర ఆర్థిక శాఖ, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావుకు గురువారం మర్యాద పూర్వకంగా కలిసి వినతిని అందజేసినట్లు ప్రకటనలో పేర్కొన్నారు. కావున పోస్టుమార్టం గది నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని వినతిలో పేర్కొన్నారు. ఈమేరకు మంత్రి హరీష్ రావు సానుకూలంగా స్పందించి, త్వరలోనే నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.



# బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**-బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ పుట్ట మధు**

**-దేవరాంపల్లిలో బిఆర్ఎస్‌లో చేరిన యువకులు**

**-పార్టీలో చేరిన వారిని స్వాగతించిన పుట్ట మధు**



*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

బిఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు అన్నారు. నియోజకవర్గంలోని మారుమూల గ్రామాలు అభివృద్ధి పథంలో పయనించాలంటే రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టి అభివృద్ధిని సాధించుకోవాలని పుట్ట మధు పిలుపునిచ్చారు. గురువారం కాటారం మండలంలోని దేవరాంపల్లి గ్రామంలో ఎంపిటీసీ బండం రాజమణి-లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సుమారు 80మంది యువకులు బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు ప్రకటించారు. పార్టీలో చేరిన వారిని బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ జక్కు శ్రీహర్షిణీ-రాకేష్ బిఆర్ఎస్ కండువా కప్పి స్వాగతించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్, రైతుబంధు అధ్యక్షుడు కుడుదుల రాజబాపు, నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు భూపెల్లి రాజు, కాటారం సబ్ డివిజన్ యూత్ అధ్యక్షుడు, కాటారం ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్, సీనియర్ మహిళా నాయకురాలు శ్రీలక్ష్మీ చౌదరి, సోషల్ మీడియా ఇంచార్జ్ వంగల రాజేంద్ర చారి, మండల మహిళా అధ్యక్షురాలు ఎలుబాక సుజాత, ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు పంతకాని సదువలి, దామెరకుంట ఎంపిటీసీ బాసాని రవి, గంధం రాజేంద్ర ప్రసాద్, యూత్ అధ్యక్షుడు చల్ల లక్ష్మణ్, గ్రామశాఖ మహిళా అధ్యక్షురాలు సమ్మక్క, నాయకులు దబ్బేట రాజేష్, నరివెద్ది శ్రీనివాస్, బీమల వంశీ, ముక్తి తిరుపతి, బోర్లకుంట రాజయ్య, పాడి రాజయ్య, సదువలి, రాజబాపు, అర్జున, జావీద్, రవి, రమ, సమ్మయ్య, మురహరి, బాణయ్య, మనోహర్, కుమార్, ప్రమోద్, జక్కు శ్రావణ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాదరావు వర్ధంతి వేడుకలు

*కాటారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



మండలంలోని గుండ్రాత్‌పల్లి, గంగపురి, మల్లారం గ్రామాల్లో గురువారం ఉమ్మడి రాష్ట్ర మాజీ శాసనసభాధిపతి, దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతిని పురస్కరించుకొని కూలీలకు పండ్లు, మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఈప్రాంతంలో శ్రీపాదరావు చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పట్టం కట్టాలని కోరారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుదారి ప్రవళిక-ప్రభాకర్, మాజీ ఉపసర్పంచ్ నగునూరి శంకరయ్య గౌడ్, గ్రామశాఖ అధ్యక్షుడు రౌతు మల్లన్న, ప్రధాన కార్యదర్శి జనగామ మహేందర్, యూత్ అధ్యక్షుడు గోనె మధూకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జనగామ శ్రీకాంత్, మండల యూత్ నాయకులు తోటపెల్లి సంపత్ రెడ్డి, ఆకుదారి సుమన్, బాడిషగండు లక్ష్మణ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోషం బాపురెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీపాద వర్ధంతి వేడుకలు

*మల్హర్‌రావు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు గ్రామంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు 24వ వర్ధంతి వేడుకలను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. వారు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు ఐత ప్రకాష్ రెడ్డి, ఎంపిపి మల్హర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు రాజయ్య, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు రమేష్, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు రాజమ్మ, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, పాక్స్ డైరెక్టర్లు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కాంగ్రెస్ చేయూత

*మహాముత్తారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



మండలంలోని కొర్లకుంట గ్రామానికి చెందిన వోల్బోజ్ సత్యనారాయణ ఇటీవల మృతి చెందగా మాజీ మంత్రి, ఏఐసిసి కార్యదర్శి, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, మాజీ సర్పంచ్ ముక్కెర రాంనారాయణ గౌడ్‌లు దశదినకర్మలో పాల్గొని బాధిత కుటుంబాన్ని పరామర్శించి 25కేజీల బియ్యం, రూ.1500లను ఆర్థిక సాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కేవలం ఓట్ల పరిమితం కాకుండా కష్టసుఖాల్లో కూడా అండగా ఉండి పార్టీని నమ్ముకున్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ధీమా ఇచ్చారు. ఈపరామర్శలో ఓదల శ్రీనివాస్, కమ్మరి రాజయ్య, తైనేని సంపత్ తదితరులు ఉన్నారు.

## శ్రీపాదరావు సేవలు చిరస్మరణీయం

*మహాముత్తారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



ఉమ్మడి రాష్ట్రంలో అనేక సేవలందించిన మహోన్నత నాయకుడు దివంగత నేత దుద్దిళ్ల శ్రీపాదరావు అని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. గురువారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర శాసనసభాధిపతి దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో పిసిసి సభ్యుడు బెల్లంకొండ కిష్టయ్య, జడ్పీటీసీ శారద, ఎంపిపి సుబ్రద్ర, కో-ఆప్షన్ సభ్యుడు నజీర్ ఖాన్, మాజీ జడ్పీటీసీ సమ్మయ్య, సీనియర్ నాయకుడు దుర్గయ్య, మండల ఉపాధ్యక్షులు రాజబాబు, రామోజీ, రాజునాయక్, పిఏసిఎస్ మాజీ ఛైర్మన్ రాజమల్లు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు రాజయ్య, బీసీసెల్ మండల అధ్యక్షుడు రవీందర్, ఎస్టీసెల్ అధ్యక్షుడు వెంకటయ్య, మండల సంయుక్త కార్యదర్శి నునవాత్ ధాన్‌సింగ్, ప్రేమ్‌నగర్ సర్పంచ్ రమ్య-వంశీరాజ్, మహాముత్తారం ఉపసర్పంచ్ మధూకర్, గ్రామశాఖ అధ్యక్షుడు రాజయ్య, రాజయ్య,రవి, మల్లయ్య, మల్లేష్, రాజబాబు, ప్రసాద్, భాస్కర్, అశోక్, రవి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల లబ్ధికోసం మతంపేరిట హింసను ప్రేరిపిస్తున్న బీజేపీ

**- నియోజకవర్గంలో ముస్లిం సంక్షేమంకోసం పదికోట్లు కేటాయింపు**

**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



పాలకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
తెలంగాణలో ఎన్నికల్లో లబ్ధిపొందడానికి బీజేపీ హింసను ప్రోత్సహిస్తుందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆరోపించారు. గురువారం మండలకేంద్రంలోని బషారత్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఇఫ్తార్ విందు,రంజాన్ తోఫా పంపిణీ చేశారు. ముస్లింలతో ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేసీఆర్ మతతత్వ పార్టీలకు అడ్డుకట్ట వేస్తున్నట్లు చెప్పారు. అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న కేసీఆర్‌కు ముస్లిం కుటుంబాల అండగా ఉండాలని కోరారు. హైదరాబాద్‌లో ముస్లిం భవనం నిర్మాణంకు పది ఎకరాల స్థలం కేటాయించినట్లు తెలిపారు. నియోజకవర్గం ముస్లిం సంక్షేమానికి పదికోట్లు ఇప్పటికే కేటాయించినట్లు చెప్పారు. ముస్లిం ఆడబిడ్డలకు షాదిముబారక్ పథకం కింద 1.16లక్షలు అందిస్తున్న ఘనత కేసీఆర్ ప్రభుత్వంకు దక్కుతుందన్నారు. కార్యక్రమంలో జనగామ జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, జనగామ డీసీపీ పి.సీతారాం, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, ఎంపీపీ నల్లనాగిరెడ్డి, జడ్పీటీసీ శ్రీనివాసరావు, జడ్పీ కోఆప్షన్ సభ్యుడు మదార్, బీఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షులు పి.నవీన్‌కుమార్, ముస్లిం మతపెద్దలు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# బీసీల సంక్షేమం కోసం బిజెపి భరోసా యాత్ర



రాయపర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త
బీసీల సంక్షేమం కోసం బిజెపి బరోసా యాత్రను చేపట్టి పల్లె పల్లెకు ఓబీసీ ఇంటింటికి బిజెపి కార్యక్రమం గురువారం మండల కేంద్రంలో ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు పెండ్యాల గణేషన ఆధ్వర్యంలో కరపత్రాలు ఇంటింటికి పంచడం జరిగిందని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు కందిమల్ల మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీలకు పెద్ద పీట అనేక సంక్షేమ పథకాలను ప్రయోజనాలను చేకూర్చిన ఘనత ప్రధానమంత్రి నరేంద్రమోదీకే దక్కుతుందని అన్నారు. ఈ దేశానికి ఒక బీసీ బిడ్డ ప్రధాని అని, బీసీ అభ్యున్నతి కోసం కేంద్ర మంత్రి వర్గంలో 27 మంది మంత్రులకు స్థానం కల్పించారని ఓబీసీ విద్యార్థులకు సైనిక్ నవోదయ కేంద్రీయ విద్యాలయంలో 27 శాతం రిజర్వేషన్, మూడు కోట్ల మంది విద్యార్థులకు ప్రి మెట్రిక్ స్కాలర్‌షిప్ ఇస్తున్న ఘనత మోదిదే అని అన్నారు వరంగల్‌లో జరగబోయే నిరుద్యోగ మార్చ్‌కు పెద్ద ఎత్తున యువకులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ రవి, ఓబీసీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జడ సతీష్, బిజెవైఎం జిల్లా జనరల్ సెక్రటరీ నూనె అనిల్, బిజెవైఎం నియోజకవర్గ కన్వీనర్ ఎనగందుల శ్రావణ్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి బూర్గు నవీన్, బిజెపి జిల్లా నాయకులు తాళ్లపెల్లి సందీప్, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి మంచాల సుమన్, నాయకులు వాసు, అశోక్, బి. దినేష్, శివనేత్ర తదితరులు పాల్గొన్నారు.

# కేయూలో ఏబీవీపీ విద్యార్థుల నిరసన



ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
ఏబీవీపీ కేయూ శాఖ ఆధ్వర్యంలో అంబేద్కర్‌జయంతి సందర్భంగా నిర్వహించాలని తలపెట్టిన సెమినార్‌కు అనుమతి నిరాకరించడం వల్ల రిజిస్ట్రార్ ఆఫీస్‌లో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నిరసన వ్యక్తంచేశారు. ఈసందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాచర్ల రాంబాబు మాట్లాడుతూ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏబీవీపీ కేయూశాఖ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగం అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపైన జువాలజీ సెమినార్ హాల్‌నందు సెమినార్‌నిర్వహించుటకు రిజిస్ట్రార్ అనుమతి కోరగా రాత్రి అనుమతి ఇచ్చి ఈరోజు నిరాకరించడం వల్ల రిజిస్ట్రార్ తీరును నిరసిస్తూ వెంటనే అనుమతి ఇవ్వాలని దీక్షచేపట్టడం జరిగిందన్నారు. వైస్‌ఛాన్సలర్ తన నిరంకుశత్వాన్ని మరోసారి నిరూపించుకుంటు పోలీసుల సహాయంతో విచక్షణ రహితంగా దాడిచేస్తూ అరెస్టు చేయించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో ఏబీవీపీ జాతీయ నాయకులు అంబాల కిరణ్, యూనివర్శిటీ ఇన్‌చార్జి నిమ్మల రాజేష్, గట్టు ప్రశాంత్, వంశీ, భార్గవ్, శివాజీ, గోపాలకృష్ణ, ప్రశాంత్, వంగ మల్లేశ్, ప్రవీణ్ పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు లేకుండా చూడాలి

**-జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**



ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ
కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేయాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ అన్నారు. గురువారం ఐడిఒసిలోని మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణిలతో కలిసి సంబంధిత సివిల్ సప్లై, డిఆర్‌డిఏ,డిస్ట్రిక్ కో ఆపరేట్ ఆఫీస్,అగ్రికల్చర్ ,ఎఫ్‌సిఐ, మార్కెటింగ్ అధికారులు, రైస్ మిల్లర్స్ అసోసియేషన్‌లతో యాసంగి ధాన్యం కొనుగోలుపై సమావేశం నిర్వహించనైనది.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గత అనుభావాలను దృష్టిలో ఉంచుకొని రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దాన్యం కొనుగోలు సజావుగా నిర్వహించాలని అన్నారు.జిల్లాలో 2 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వచ్చే అవకాశం ఉందన్నారు.అందుకు అనుగుణంగా పాక్స్,ఐకెపి ఆధ్వర్యంలో 164 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు.ప్రతి కేంద్రంలో కావాల్సిన ఎలక్ట్రానిక్ కాంటాలు,తేమ కొలిచే యంత్రాలు,ప్యాడి క్లీనర్లు,టారాపలిన్లు,గన్నీ సంచులు అందుబాటులో ఉంచాలని అన్నారు.గన్నీ సంచుల కొరత లేదని,మానిటరింగ్ చేసేందుకు సంబంధిత అదికారులను నియమించాలన్నారు.అధికారులు, సిబ్బంది సమిష్టిగా కలిసి పనిచేయాలన్నారు.రైతులకు ఏ రోజు కేంద్రానికి ధాన్యం తీసుకురావాలో టోకెన్లు జారీ చేయాలన్నారు. జిల్లాలోని బాయిల్డ్ రైస్ మిల్లులకు దాన్యం తరలించేలా కొనుగోలు కేంద్రం నుంచి మిల్లులకు పంపే వెహికిల్స్‌కి జియో టాకింగ్ చేయాలన్నారు.టాబ్ ఎంట్రీలు పక్కాగా చేసేలా చూడాలన్నారు.ప్రతి కొనుగోలు కేంద్రాలలో షామియానా, మంచినీటి ఏర్పాట్లు తప్పనిసరిగా చేయాలన్నారు.అనంతరం వరి మద్దతు ధర పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డిస్ట్రిక్ మేనేజర్ సివిల్ సప్లై మహేందర్, డిసిఎస్‌వో వసంతలక్ష్మి, ఎఫ్‌సిఐ డివిజనల్ మేనేజర్ ప్రభావకర్ వర్మ, డిపివో జగదీశ్వర్, డీసీవో నాగేశ్వరరావు, మార్కెటింగ్ అధికారి కే.సురేఖ, ఎఫ్‌సిఐ అధికారి, డీఎంవో అనిల్‌కుమార్, అగ్రికల్చర్ అధికారి రవీందర్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.




# నేడు కేయూలో అంబేద్కర్ జయంతి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :
కేయూ ఆధ్వర్యంలో 132వ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలు ఈనెల 14న నిర్వహిస్తున్నట్లు ఆచార్య ఏటూరు జ్యోతి డాక్టర్ ఎల్‌పి.రాజ్‌కుమారన ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. 14న (శుక్రవారం) ఉదయం 9.30గంటలకు దూరవిద్య ప్రాంగణంలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి అనంతరం విశ్వవిద్యాలయ కామర్స్ కళాశాల సెమినార్ హాల్‌లో సభ నిర్వహిస్తున్నట్లు, ఈ కార్యక్రమానికి వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షత వహిస్తారని, గౌరవ అతిథిగా రిజిస్ట్రార్ ఆచార్య టి.శ్రీనివాసరావు విచ్చేస్తారని, హైదరాబాద్‌లోని డాక్టర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీలో హిస్టరీ విభాగ ఆచార్యులు ఆచార్య ఈ సుధారాణి కీలక ఉపన్యాసం చేస్తారని, పరిశోధక విద్యార్థులు, విశ్రాంత ఆచార్యులకు సన్మాన కార్యక్రమం ఉన్నట్లు వారు తెలిపారు. బోధనా బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొనాలని వారు కోరారు.

# జాతి నిర్మాణానికి నిరంతర కృషి జరగాలి

ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :



ఎన్నికలు ఒక్కటే ప్రజాస్వామ్యం కాదని, నిరంతరం జాతి నిర్మాణానికి కృషి జరగాలని పద్మశ్రీ రామన్ మెగాసేస్స్ అవార్డు గ్రహీత ఆచార్య శాంతా సిన్హా అన్నారు. కాకతీయ విశ్వవిద్యాలయ కామర్స్ అండ్ బిజినెస్ మేనేజ్మెంట్ సెమినార్ హాల్‌లో వైస్ చాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ అధ్యక్షతన ఆచార్య బి.జనార్ధన్‌రావు మెమోరియల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఆచార్య బి.జనార్ధన్‌రావు 21వ మెమోరియల్ లెక్చర్‌లో కీలక ఉపన్యాసం చేస్తూ బోధన బోధనేతర ఉద్యోగులు, పరిశోధకులు, విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. గొప్ప భారత మేధావి ఆచార్య జనార్ధన్‌రావు అని కొనియాడారు. ఆచార్య తాటికొండ రమేష్ తన అధ్యక్ష ఉపన్యాసంలో క్షేత్రస్థాయిలో ప్రజల ఆదివాసీల సమస్యలుతెలిసిన వ్యక్తి అని, గొప్ప నాయకుడు మేధావి జనార్ధన్‌రావు అని కొనియాడారు. విశ్రాంత ఆచార్యులు ఆచార్య కె.మురళి మనోహార్ గొప్ప ఉద్యమ కారుడు జనార్ధన్‌రావు అని తెలంగాణ ఉద్యమానికి ఆయన దిక్సూచి అన్నారు. ఫౌండేషన్ సెక్రటరీ ఆచార్య రేవతి ఫౌండేషనన ద్వారా చేసిన వివిధ కార్యక్రమాలను వివరించారు. ఆచార్య నరేంద్రబాబు స్వాగతం పలుకగా టి.బుచ్చిబాబు వందన సమర్పణ చేశారు. తొలుత దూరవిద్యకూడలిలో ఉన్న జనార్ధన్‌రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం ఆచార్య శాంతా సిన్హాను శాలువా, బొకే, జ్ఞాపికతో సన్మానించారు.

# చలివేంద్రాన్ని ప్రారంభించిన రాయపర్తి ఎస్ఐ

రాయపర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త
మండల కేంద్రానికి చెందిన గుమ్మడవెల్లి శ్రీధర్ ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని స్థానిక ఎస్ఐ బండారి రాజు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ప్రతి ఒక్కరు సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మండల కేంద్రానికి వివిధ పనుల దృష్ట్యా వచ్చే వారికి ఉచితంగా త్రాగునీరు అందించడం అభినందనీయమని అన్నారు.



# రైతులు అధైర్య పడొద్దు

- ప్రతి రైతును ఆదుకుంటాం

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**దుగ్గొండి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన ప్రతి రైతును ఆదుకుంటామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. మండలంలోని లక్ష్మీపురం గ్రామంలో గురువారం గత సంవత్సరం అకాల వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు చెక్కుల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఎవరు అధైర్య పడవద్దన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బడుగు బలహీణ వర్గాల కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి నిరుపేదలకు అండగా నిలుస్తున్నారన్నారన్నారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ పంటలను పరిశీలించి నష్టపోయిన రైతులకు ఎకరానికి పదివేల నష్టపరిహారం అందేవిధంగా చేస్తామన్నారు. వ్యవసాయాధికారులు పూర్తి స్థాయిలో సర్వే చేసి ప్రభుత్వానికి నివేదికలు పంపారన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి రైతును ఆదుకుంటామన్నారు. వికలాంగులకు, వృద్ధులకు, వితంతువులకు, ఒంటి మహిళలకు ఆసరా పెన్షన్లు ప్రవేశపెట్టి ఆసరాగా నిలుస్తున్నారన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటామన్నారు. గ్రామ గ్రామాన బిఆర్ఎస్ పార్టీని భలోపేతం చేసే విధంగా నిరంతరం పాటుపడాలన్నారు. అనంతరం చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాండవుల సురేష్, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ఆకుల శ్రీనివాస్, ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, ఎంఆర్వో సంపత్‌కుమార్, ఎంపిడివో కృష్ణప్రసాద్, రైతు మండల సమన్వయ సమితి కన్వీనర్ తోకల నర్సింహారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావు, నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## గీతా కార్మికులు ఆర్థికంగా ఎదగాలి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

కులవృత్తిని నమ్ముకొని జీవిస్తున్న గీతా కార్మికులు ఆర్థికంగా ఎదగాలని ఎక్సైజ్ ఎస్ఐ బాలకృష్ణ అన్నారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో గీతా కార్మికుల సంఘం ఆవరణంలో చెన్నారావుపేట నుంచి విడిపోతున్న రంగాపురం గీతాకార్మిక సొసైటి రిజిస్ట్రేషన్‌లో భాగంగా గురువారం గీతా కార్మికుల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెన్నారావుపేటలో విలీనమైన రంగాపురం నేడు విడిపోయి నూతన సొసైటిగా ఏర్పడటం సంతోషమన్నారు. నేటి నుండి రెండు సొసైటిలు విడి విడిగా కార్యక్రమాలు నిర్వహించుకోవాలన్నారు. నూతన సభ్యత్వాలు చేపట్టిన సంఘాన్ని భలోపేతం చేసుకోవాలన్నారు. సంఘాలు విడిపోయినప్పటికి సభ్యులంతా ఐక్యమత్యాన్ని చాటుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు అడీషనల్ ప్రొఫేసర్ శ్రీనివాస్, సోమశేఖర్, గౌడ సంఘం అధ్యక్షులు వీరయ్య, మాచర్ల కొమ్మాలు, కార్యదర్శులు సంతోష్, కొయ్యడి శ్రీను, డైరెక్టర్లు గొడిశాల సురేందర్, మాచర్ల ఎల్లగౌడ్, ఎలకంటి చంద్రమౌళి, నర్సయ్య, బండి శంకర్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు పక్షపాతి ప్రతిపక్షం ప్రజాపక్షం మాదే

- ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి



**నల్లబెల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో గత 9 సంవత్సరాలుగా రైతు పక్షమే ప్రజాపక్షంగా ముఖ్యమంత్రి కేసిఆర్ పాలన కొనసాగిస్తున్నాడని దేశంలోని ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో రైతు పక్షపాతిగా, ప్రతిపక్షంగా, ప్రభుత్వ పక్షంగా, ప్రజాపక్షంగా బీఆర్ఎస్ ప్రభుత్వం కొనసాగుతుందని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. గత సంవత్సరం జనవరి నెలలో వడగండ్ల వాన, గాడుపు దుమారంతో పంటలు దెబ్బతిని అన్నదాతలు భారీగా నష్టపోవడంతో ఎక్కడా లేని విధంగా ప్రత్యేక ప్యాకేజిని నర్సంపేట నియోజకవర్గానికి తీసుకొచ్చి రైతులకు నష్టపరిహారం ఇస్తున్నామని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఉద్యానవన శాఖ ద్వారా అందించిన మిర్చి పంట నష్టపరిహారం చెక్కుల పంపిణీ కార్యక్రమం స్థానిక సర్పంచ్ నానబోయిన రాజారాం అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ గత పాలకులు ఏనాడు ప్రజా, రైతు సమస్యలను పట్టించుకోకుండా గాలికి వదిలేశారని ఆవేదన వ్యక్తం చేశారు. నాడు జరిగిన ప్రకృతి వైపరిత్య సంఘటన తనను బాధకు గురి చేసిందని ఆనాడు తానే నేరుగా సంఘటన జరిగిన సమయంలో తెల్లవారు జాము వరకు కారు చీకటిలో తిరిగి ప్రజలు, రైతుల సమస్యలను తెలుసుకున్నామని ఆయన గుర్తు చేశారు. దీనిపై కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాస్తే ఒక నియోజకవర్గంలో ప్రకృతి వైపరిత్యానికి సంభవిస్తే దానిని విపత్తు అనలేమని మేము ఏమి చేసేదేమి లేదని నాడే బిజెపి కేంద్ర ప్రభుత్వం చేతులేసిందని ఆయన దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక జీవోను ఏర్పాటు చేసి వ్యవసాయ, ఉద్యానవన శాఖ ద్వారా రైతులకు నష్టపరిహారం అందేవిధంగా చెక్కులను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రస్తుతం మిర్చి నష్టపోయిన రైతులకు చెక్కులు అందిస్తున్నామని మరో రెండు రోజుల్లో మొక్కజొన్నకు సంబంధించిన రైతులకు చెక్కులు అందుతాయని ఆయన తెలిపారు. నల్లబెల్లి క్లస్టర్ కింద లెంకాలపల్లి, నందిగామ, కొండాయిల్‌పల్లి గ్రామాలకు సంబంధించిన నష్టపరిహారం చెక్కులు 871 ఉన్నాయని అందులో 6352290 రూపాయల పరిహారం అందిస్తున్నామని కేవలం ఈ ఐదు గ్రామాలకే మిగతా నష్టపరిహారం అందిస్తున్నామని మిగతా క్లస్టర్లకు వారం రోజుల్లో నష్టపరిహారం అందుతుందన్నారు. తాను కష్టంలో పెరిగానని కష్టం అంటూ ఏమిటో తెలుసని రైతు బిడ్డగా రైతుల కష్టాల పాలు పంచుకునేందుకు తమ జీవితాన్ని అంకితం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖాధికారి శ్రీనివాసరావు, ఏడిఏ అవినాష్‌వర్మ, స్థానిక జడ్పిటిసి, జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న సుదర్శన్‌రెడ్డి, ఎంపిపి ఊడ్గుల సునిత ప్రవీణ్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ చెట్టుపెల్లి మురళీధర్‌రావు, తహసీల్దార్ దూలం మంజుల, రైతు సమన్వయ సమితి సమన్వయ అధ్యక్షులు ఈదుల పద్మ నరహరి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసి జన్ను జయరావు, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, రైతులు, రైతు సమన్వయ సమితి గ్రామ శాఖ అధ్యక్షులు, మండల వ్యవసాయాధికారి ఆర్.పరమేశ్వర్, మండల ఉద్యానవనశాఖ ఇంచార్జి అధికారి తిరుపతి, ఏఇవోలు తదితరులు పాల్గొన్నారు.

## తోపనగడ్డ తండా కాంగ్రెస్ గ్రామ కమిటి ఎన్నిక



**చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

మండలంలోని తోపనగడ్డతండా గ్రామంలో కాంగ్రెస్ నూతన గ్రామ కమిటిని గురువారం ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్ ఆధ్వర్యంలో నూతన కమిటిని ఏకగ్రీవంగా ఏర్పాటు చేశారు. అధ్యక్షులుగా గుగులోతు బాలు, ఉపాధ్యక్షులుగా బాదావత్ బీములు, ప్రధాన కార్యదర్శిగా జయరామ్, కార్యదర్శిగా బానోతు దస్రు, కోశాధికారిగా బానోతు శంకర్‌లు ఎన్నికయ్యారు. గ్రామ స్థాయి నుండి పార్టీ భలోపేతానికి తమవంతుగా కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.

## రికార్డుల నిర్వాహణ పారదర్శకంగా ఉండాలి



**నల్లబెల్లి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

గ్రామపంచాయతీ రికార్డుల నిర్వాహణ పారదర్శకంగా ఉండాలని మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాష్ పేర్కొన్నారు. నల్లబెల్లి మండల పల్లె ప్రగతి తనిఖీ కార్యక్రమంలో భాగంగా మూడు చెక్కలపల్లి గ్రామ పంచాయతిని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం గ్రామంలో ఉన్న నర్సరీ, పల్లె ప్రగతి వనం, డంపింగ్ యార్డు, వైకుంఠ దామాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతికి సంబంధించిన రికార్డుల నిర్వాహణ సక్రమంగా జరగడంతో పాటు పారదర్శకంగా నిర్వహించాలని ఆయన సూచించారు. దీని వెంట పంచాయతీ కార్యదర్శి యాదగిరి, ఆపరేటర్ మణి, మల్టీ పర్పస్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేటు వాహనంలో వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దు



**దుగ్గొండి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

ప్రైవేటు వాహనంలో వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని నర్సంపేట డిపో మేనేజర్ విజయ మాధురి అన్నారు. మండలంలోని శివాజీ నగర్ గ్రామంలో గురువారం దివ్యాంగులకు రాయితి బస్‌పాస్ మేళా ప్రజల వద్దకు ఆర్టీసి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి వికలాంగుడికి రాయితి బస్‌పాస్ ఇస్తామన్నారు. ప్రతి వికలాంగుడు ఆర్టీసి బస్‌పాస్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. సదరం సర్టిఫికేట్ ఉన్న ప్రతి వికలాంగుడికి రాయితి బస్‌పాస్ అందేవిధంగా చేస్తామన్నారు. ఆర్టీసి 12 సంవత్సరాల లోపు అబ్బాయిలకు, అమ్మాయిలకు దయాలసిస్ చేయించుకునే వారికి ఉచితంగా బస్‌పాస్‌లను అందిస్తున్నామన్నారు. ఆర్టీసి ప్రజలకు అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లింగంపెల్లి ఉమారవీందర్, ఆర్టీసి సిబ్బంది దేవేందర్, వేణుమాధవ్‌లు ఉన్నారు.

## బలగం సినిమాను వీక్షించిన అక్కల్‌చెడవాసులు



**చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

మండలంలోని అక్కల్‌చెడ గ్రామస్తులు బుదవారం రాత్రి బలగం సినిమాను వీక్షించారు. గ్రామీణ ప్రాంతాల ఆచార సాంప్రదాయాలు, సంస్కృతి ఉమ్మడి కుటుంబ జీవనం వంటి అనేక అంశాలను తెరకెక్కించిన బలగం సినిమా ఎంతో విజయవంతంగా కొనసాగుతుంది. అట్టి సినిమాను గ్రామ సర్పంచ్ తూటి పావని రమేష్ దంపతులు స్వర్గీయ తూటి రాజమ్మ జ్ఞాపకార్థం సొంత ఖర్చులతో సినిమాను ఉచితంగా ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# భూపతిపురంలో సడాలమ్మ పండుగ సంబురాలు

**-శుక్ర, శనివారాలు దేవతకు మొక్కులు**



**తాడ్వాయి, ప్రభాతవార్త :** మండలంలోని భూపతిపురంలో సడాలమ్మ దేవత జాతర మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఎట్టి వంశస్తుల దొరలు పూర్వ కాలం నుండి సడాలమ్మ జాతరను నిర్వహిస్తున్నారు. ప్రధాన పూజారి ఎట్టి ప్రకాష్, బుజంగరావు, ఎట్టి సమ్మయ్య, వెంకటేశ్వర్లు, ఎట్టి సారయ్య, తండ్రి పూర్వ నిర్వహకులుగా పెద్ద మనిషిగా ఉండేది. ఆ తరువాత అదే వంశంలో కుమారులు నడిపిస్తున్నారు. ఎట్టి కృష్ణారావు, వెంకటేష్, మల్లయ్య, బచ్చల వెంకటేశ్వరరావు, ఆడబిడ్డ కుమారుడు ఈ జాతరకు కులస్తులు అయిన ఈసం తల్లడి, యాలం వడ్డెలుగా ఉన్నారు. మైపతి వంశస్తులు మధ్యవర్తులు వీళ్ళ ఇంటి నుండి సడాలమ్మకు మొక్కుబడులు వచ్చేది. గడిచిన 1500ల సంవత్సరాల కాలంగా భూపతిపురంలో సడాలమ్మ జాతరను ఎట్టి వంశస్తుల దొరలే నిర్వహిస్తున్నారు. మూడు రోజుల పాటు జరుగుతుంది. శని, ఆది మంగపేట గోదావరిలో గంగా స్నానం జరిగింది. బుధవారం రాత్రి 8 గంటలకు గ్రామం చివరిలోని గుట్ట నుండి హైమస్ లైట్ల వెలుతూరులో డోలు వాయిద్యాలతో గద్దెకు చేరెను. మరుసటి రోజున గ్రామంలోని పెద్దలు తల్లడి లక్ష్మయ్య, నాగేశ్వరరావు, బడే రాంబాబు, యూత్ పిల్లలు బడే రాజు, దేవతను డోలు వాయిద్యాలతో గద్దెల నుండి బయలు దేరి కాటాపురం, అయిలాపురం, బెస్తగుంపు, ఎస్టీ కాలనీల్లో ఇంటింటా ఊరేగింపు చేశారు. శుక్రవారం అన్నారంలోని గద్దెలు చేరెను. చుట్టుపక్కల గ్రామాలలోని భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై కొబ్బరికాయలు కొట్టి, పసుపు కుంకుమలు పెట్టి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో మైపతి అరుణ్‌కుమార్, గనేష్‌కుమార్, సంతోష్‌కుమార్, మైపతి గోపాల్‌రావు, మైపతి లచ్చం, మైపతి శ్రీనివాసరావు, మోహన్‌రావు, 15 ఇండ్ల ఆడబిడ్డలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలి

**●గ్రామాలభివృద్ధిలో పంచాయతీ ●కార్యదర్శుల శ్రమ శక్తి అధికం ●పంచాయతీ కార్యదర్శుల ఫోరం ●రాష్ట్ర కోశాధికారి పోలు రాజు**



**ములుగు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త :** గ్రామాల అభివృద్ధిలో కీలకంగా పనిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని పంచాయతీ కార్యదర్శుల ఫోరం (టీఎనీ జ వోస్) రాష్ట్ర కోశాధికారి పోలు రాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామంలో ఆయన ప్రభాతవార్త తో మాట్లాడుతూ జిల్లాలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా 140 మంది పనిచేసు ్తన్నారని ఆయన తెలిపారు. ప్రతి గ్రామపంచాయతీకి కార్యదర్శులు ఉండాలనే ఉద్దేశ్యంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 2019వ సంవత్సరంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులను నియమించిందని, ఏప్రిల్ 11 వ తేదీతో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీ పీరియడ్ పూర్తయిందని ఆయన అన్నారు. ఉద్యోగంలో నియామకం అయినప్పుడు మొదటి ఏడాది కాలం శిక్షణా కాలం ఉండగా, దానిని ప్రభుత్వం నాలుగేళ్లకు పెంచి రెట్టింపు వేతనం రూ. 28,816 లు చేసిందన్నారు. ఇతర శాఖల్లో ఎవరికీ లేని విధంగా శిక్షణ కాలం పెంచిన ప్రభుత్వం తమ క్రమబద్ధీకరణకు సంబంధించి ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. ఉదయం 7 గంటల నుండే ఉద్యోగ విధుల్లో చేరి రోజంతా ఎంతో ఒత్తిడికి గురవుతున్న పంచాయతీ కార్యదర్శులు ఆర్థికంగా నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన చెందారు. గ్రామపంచాయతీల పరిధిలో పారిశుధ్యం, డ్రైనేజీ, రోడ్లు, వీధిలైట్లు, పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు, తడి చెత్త పొడి చెత్త సేకరణ, ఇంటి పన్ను వసూలు, ఇండ్ల అనుమతులతో పాటు ఎన్నో పనులు కార్యదర్శులు చేస్తున్నారని రాజు పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న కృషికి పంచాయతీ రాజ్ శాఖకు కేటాయించిన 20 అవార్డుల్లో 19 అవార్డులు తెలంగాణ కు రావడం, నేషనల్ పంచాయతీ అవార్డుల్లో 27 అవార్డుల్లో 13 అవార్డులు తెలంగాణ రాష్ట్రానికి రావడంలో పంచాయతీ కార్యదర్శుల శ్రమే అధికంగా ఉందని రాజు వివరించారు. ఈ తెలిపారు. ఈ విషయంపై పంచాయతీ కార్యదర్శుల సంఘం రాష్ట్ర కమిటీ తీర్మాణం మేరకు బుధవారం నుండి ఆందోళన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిందని ఆయన తెలిపారు. మూడేళ్ల ప్రొబేషనరీ పీరియడ్‌ను కూడా సర్వీసుతో కలిపి లెక్కించాలని ఆయన అన్నారు. జూనియర్ పంచాయతీ కార్యద ర్శులు టిపిఎస్‌సి ద్వారా ఎంపిక కావడం జరిగింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన ఉన్నత స్థాయి ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకొని, పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుదామనుకుంటే పని ఒత్తిడి వలన పరీక్షలకు సిద్ధం కాలేకపోతున్నారని ఆయన తెలిపారు. ఆందోళన కార్యక్రమాలు ఉధృతం కాక ముందే ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యద ర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, సర్వీసును రెగ్యులరైజ్ చేయాలని సంఘం రాష్ట్ర కోశాధికారి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాకే ఆకు సేకరణ చేపట్టాలి

**-సిపిఎం ర్రాష కమిటీ సభ్యులు మచ్చా వెంకటేశ్వర్లు**



**వాజేడు ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా తునికాకు కార్మికులకు 2016 నుంచి 2021 వరకు రూ.200కోట్ల బోనస్ పెండింగ్‌లో ఉందని, పెండింగ్ డబ్బులు తునికాకు కార్మికులకు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, తునికాకు కార్మికుల శ్రమకు తగినటువంటి గుర్తింపు ఇవ్వకుండా వారి శ్రమను దోచుకునే ప్రయత్నం చేస్తుందని, పెండింగ్‌లో ఉన్న బోనస్ ను వెంటనే చెల్లించాలని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. గురువారం వాజేడు మండల కేంద్రంలో కార్మికులు మండుటెండను సైతం లెక్కచేయకుండా చెమటోడ్చి సేకరించిన తునికి ఆకుకి కాంట్రాక్టర్లు ఇచ్చే డబ్బులు మాత్రమే చెల్లించి ప్రభుత్వం నుంచి ఇవ్వాల్సిన బోనస్‌ని పెండింగ్‌లో పెట్టారని, 2016 నుంచి ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, కార్మికులకు రావాల్సిన రూ.200 కోట్లు ఫారెస్ట్ అధికారుల దగ్గర పెట్టుకొని చోద్యం చూస్తున్నారని అన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం సహకారంతో బోనస్ డబ్బులు మంజూరు చేసుకున్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు మాత్రం చెల్లింపులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఫిబ్రవరి నెలాఖరు నాటికి పూర్తిగా చెల్లిస్తామని సిపిఫ్ హామీ ఇచ్చినప్పటికీ ఏప్రిల్ వచ్చినా ఇప్పటివరకు ఎక్కడ కూడా చెల్లింపులు చేపట్టలేదని, బోనస్ చెల్లించకుండానే తునికాకు సేకరణకు మళ్లీ సిద్ధమవుతున్నారని, ఫారెస్ట్ అధికారులు ప్రభుత్వం ఇంకెంతకాలం పెండింగ్‌లో పెడతారని, బోనస్ చెల్లించకుండా తునికాకు సేకరణ చేపట్టాలని చూస్తే ప్రతిఘటిస్తామని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన గిరిజనేతర పేదలకు తునికాకు సేకరణ అనేది ఒక ఆధాయ వనరులుగా ఉంటుందని, అలాంటి ఆదాయానికి ప్రభుత్వం గండి కొట్టే ప్రయత్నం చేస్తుందని, బోనస్ చెల్లింపులు అనేది కాగితాలకే పరిమితం కాకుండా బ్యాంకు ఖాతాలో డబ్బులు పడ్డప్పుడు మాత్రమే అర్థమని లబ్ధిదారుల ఖాతాలో డబ్బులు పడ్డాక మాత్రమే తునికాకు సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు సూడి కృష్ణారెడ్డి, జిల్లా కార్యదర్శి తుమ్మల వెంకటరెడ్డి, జిల్లా నాయకులు దబ్బకట్ల లక్ష్మయ్య, పార్టీ మండల కార్యదర్శి కొప్పుల రఘుపతిరావు, నాయకులు బచ్చల కృష్ణబాబు, జజ్జరి దామోదర్, బచ్చల సౌమ్య, వాదం పోతురాజు, ఆదినారాయణ, రామయ్య, కౌసల్య, సీత, కుమారి, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## నిరుద్యోగ యువతకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**- 150 మంది యువతకు అందించిన ప్రజా సేవకులు దేవ్‌సింగ్**



**ములుగు టౌన్, ఎప్రిల్ 13, ప్రభాతవార్త** యువత పోటీ పరిక్షల్లో నెగ్గి బంగారు భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని ప్రజా సేవకులు భూక్య దేవ్‌సింగ్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రూప్ 2, గ్రూపు 4, ఉచిత స్టడీ మెటీరియల్ పంపణీ కార్యక్రమంలో భాగంగా వివిధ మండలాల చెందిన 150 మంది నిరుద్యోగ యువతకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రజా సేవకులు భూక్య దేవ్‌సింగ్ మాట్లాడుతూ యువతలో నూతన మార్పుకోసం స్టడీమెటీరియల్ పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టానని అన్నారు. యువత అనుకున్న ఆశయాలను నెరవేర్చుకోవడానికి అనునిత్యం కష్టపడి చదువుకోవాలని సూచించారు. యువత పాలిట ఎల్లప్పుడు నా సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. యువత పోటీ పరిక్షల్లో నెగ్గి ఉజ్వల భవిష్యత్‌ను సొంతం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక వేత్త దొంతి విజేందర్ రెడ్డి, రాజ్ కుమార్, దేవేందర్, సురేష్, రమేష్, వేణు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## టియూడబ్ల్యూజేఎఫ్ ములుగు జిల్లా ఇంచార్జ్‌గా కర్ర అనిల్‌రెడ్డి



**ములుగు జిల్లా, ప్రభాతవార్త :** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ ములుగు జిల్లా ఇంచార్జ్‌గా కర్ర అనిల్‌రెడ్డి నియమితులయ్యారు. గురువారం సికింద్రాబాద్‌లోని సీతా ఫల్ మండి మల్టీ పర్పస్ ఫంక్షన ్‌హాల్‌లో జరిగిన రాష్ట్ర స్థాయి విస్తృత సమావేశంలో ఆయనకు ములుగు జిల్లా బాధ్యతలను అప్పగించారు. భద్రాద్రికొత్తగూడెం జిల్లా అక్రిడిటేషన్ మెంబర్‌గా, యూనియన్ రాష్ట్ర కార్యదర్శిగా కొనసాగుతున్న అనిల్‌రెడ్డి భద్రాద్రికొత్తగూడెం జిల్లాలో సంఘం బలోపేతానికి తనదైన శైలిలో ఎనలేని కృషి చేశారు. జిల్లాలో మిగతా యూనియన్‌ల కంటే అత్యధిక సభ్యత్వాలతో పాటు టీడబ్ల్యూజేఎఫ్ సంఘాన్ని ముందు వరుసలో ఉంచారని రాష్ట్ర కమిటీ కొనియాడింది. ఈ సందర్భంగా అనిల్‌రెడ్డి మాట్లాడుతూ .. రాష్ట్ర కమిటీ తన మీద నమ్మకంతో ములుగు జిల్లా బాధ్యతలు అప్పగించిందని, సంఘాన్ని బలోపేతం చేయడంతో పాటు జర్నలిస్టులందరిని ఐక్యం చేసి వారి సమస్యల పరిష్కారం కోసం అలుపెరగని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ములుగు జిల్లా బాధ్యతలు స్వీకరించిన అనిల్‌రెడ్డిని పలువురు జర్నలిస్టు యూనియన్ నాయకులు, జర్నలిస్టులు అభినందించారు.

## జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబేషనరీని వెంటనే డిక్లర్ చేయాలి

**కన్నాయిగూడెం ప్రభాతవార్త:** జూనియర్ పంచాయతీ కార్యదర్శుల 4 సంవత్సరాల ప్రొబేషనరీ పూర్తి అయిన సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్య కార్యనిర్వహణాధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శుల అధ్యక్షుడు అనిల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల వ్యవస్థకి ఆజ్యం పోసి జూనియర్ పంచాయతీ కార్యదర్శుల మూడు సంవత్సరాల ప్రొబిషనరీ పీరియడ్ కాలంగా 12-04-2019 నాడు జూనియర్ పంచాయతీ కార్యదర్శులని నియమించుకోవడం జరిగిందని అన్నారు. ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా కన్వర్షన్ చేస్తూ వెంటనే జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# మండుటెండల్లో కార్మికుల కష్టాలు

**-సౌకర్యాలు కల్పించడంతో యాజమానుల నిర్లక్ష్యం**

**-సాధరణం కంటే అత్యంత ఉష్ణోగ్రతలు నమోదు**

**-రేక్కాడితేగాని డొక్కాడదని కార్మికుల ఆవేదన**

*మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్13, ప్రభాతవార్త*

ఏ ప్రాంతంలో చూసినా కార్మికులు లేనిది పనులు సజావుగా జరుగవు. అందులో ముఖ్యంగా ప్రవేట్ దుకాణాలు, ఇనుప, ఇతర వాణిజ్య దుకాణాలల్లో కార్మికుల శ్రమదోపిడి జరుగుతుందనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఇప్పుడు పూర్తిస్థాయిలో ఎండలు మండుతున్నప్పటికీ ఇనుము దుకాణంలో పనిచేసే కార్మికులు ఎండ తీవ్రత సమయంలో కూడా ఇనుప రాడ్‌లతోపాటు రేకులు ఇతర పనులను మండుటెండల్లో చేస్తున్నారు. ఇలాంటి సమయంలో ఇనుపరాడ్లు ఎండకు కాలుతున్నప్పటికీ చేతులకు ఎలాంటి రక్షణ లేకుండా పనులు చేస్తున్న కార్మికుల చేతులకు గాయాలు అయినప్పటికీ వాటిని లెక్కచేయకుండా పనులు చేస్తున్నారు. ఇలాంటి సమయంలో కార్మికుల రక్షణ కోసం దుకాణ యజమాని వారికి కావాల్సిన సామాగ్రి



చేతులకు గ్లౌజ్‌లు, నీడరక్షణ, మంచినీటి సౌకర్యం, మిట్టమధ్యాహ్నం సమయంలో పనులు చేయించకుండా ఉదయం, సాయంకాలం సమయాల్లో పనులు చేయిస్తే వారికి ఎలాంటి ఇబ్బంది కలుగదని పలువురు అంటున్నారు. ఈ ప్రాంతంలో సుమారు 3వేల మంది వివిధ ప్రాంతాలల్లో పనిచేసే కార్మికులు ఉన్నారని ఇలాంటి కార్మికులకు కావాల్సిన రక్షణ ఏర్పాట్లు చేయకుండా వారితో వెట్టిచాకిరి చేయిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇతర ప్రాంతాల నుండి సరుకులు ఎవి వచ్చినా వెంటనే యజమాని కార్మికుల సహకారంతోనే తీసుకోవడం జరుగుతుందని ఇలాంటి సమయంలో వారికి తగు రక్షణ ఏర్పాట్లు చేయడంపట్ల నిర్లక్ష్యం ఎంటని ప్రశ్నిస్తున్నారు. అసలే ఎండాకాలం కనీసం మధ్యాహ్న సమయంలో కార్మికులకు విశ్రాంతి లేకుండా పనులు చేయించడం బావ్యం కాదని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్మికుల ఆరోగ్యం ఎలాగైనా పర్వాలేదు మాకు మాత్రం రోజువారి ఆదాయం ఎంత వచ్చిందనే విధంగా దుకాణ యజమానులు వ్యవహరిస్తున్నారు. ఇది ఇలా ఉండగా ప్రభుత్వం కూడా కార్మికులకు కావాల్సిన రక్షణ ఏర్పాట్లు చేస్తే కొంత మెరుగైన ఫలితాలు కార్మికులు సాదించడానికి వీలుంటుందని ప్రజలు కోరుతున్నారు.

**-రేక్కాడితేనే డొక్కాడుతుంది: కార్మికుడు తేజావత్ రామోజి**

ప్రతిరోజు ఎండనకా, వననకా ఎలాంటి సమయా ల్లోనైనా పనిచేస్తేనే కుటుంబం గడుస్తుందని, ఒక్కరోజు పనికి రాకున్నా పస్తు



లుండాలి. పొద్దంతా పనిచేస్తే రూ.500 వస్తాయి. ఎండలో పనిచేస్తుంటే చేతులు కాలి బొగ్గలు వస్తాయి. మాకు నీడ రక్షణ, త్రాగునీరు, చేతులకు గ్లౌజులు ఏర్పాటు చేస్తే బాగుంటుంది. ప్రభుత్వం మూడు చెక్రాలతో కూడిన రిక్షాను మంజూరి చేస్తే కొంత ఉపాధి దొరుకుతుంది.

**-కార్మికులకు సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలి**

**-కార్మికశాఖ అధికారి రమేష్:**

వివిధ ప్రాంతాలల్లో పనిచేస్తున్న కార్మికులకు సమస్యలుంటే తన దృష్టికి తీసుకోస్తే పరిష్కరిస్తాం.. పనిచేసే సమయంలో ఎండకు నీడరక్షణ, త్రాగునీరు తదితర సౌకర్యాలు యాజమాన్యం కల్పించాలి.

## కేయూ దూరవిద్య పీజీ పరీక్షలలో పదిమంది డిబార్

*ఎడ్యుకేషన్ కేయూ, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :*

కేయూ పరిధిలో జరుగుతున్న దూరవిద్య పీజీ పరీక్షలలో 10మంది డిబార్ అయినట్లు పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి తెలిపారు. ఈ పరీక్షలలో మంచిర్యాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ముగ్గురు, ఖమ్మం పీజీ కళాశాలలో ఒకరు, యూనివర్శిటీ మహిళా పీజీ కళాశాల సుబేదారిలో ఆరుగురు డిబార్ అయినట్లు అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ ఎ.నరేందర్ తెలిపారు.

## 16న మోడల్ స్కూల్ ఎంట్రన్స్ పరీక్ష

*గణపురం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్స్ ఎంట్రన్స్ పరీక్ష ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సుమన్ ప్రకటనలో తెలిపారు. 6వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఉదయం 10గంటల నుండి 12గంటల వరకు, 7వ తరగతి నుండి 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులకు మధ్యాహ్నం 2గంటల నుండి 4గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఇది వరకే అప్లై చేసుకున్న విద్యార్థిని విద్యార్థులు సంబంధిత వైబ్‌సైట్ నుండి హాల్ టికెట్స్ డౌన్‌లోడ్ చేసుకొని సకాలంలో పరీక్షకు హాజరు కాగలరని తెలిపారు.

## ఊరంతా ఒక్కటై 'బలగం'

*గణపురం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

మండలంలోని ధర్మారావుపేట గ్రామంలో శివాలయం దగ్గర శ్రీ ఉమా మహేశ్వర సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం గ్రామస్థులందరూ కలిసి బలగం సినిమా ప్రదర్శన నిర్వహించారు. గ్రామ ప్రజలు అందరూ ఒక్కటై సినిమా వీక్షిస్తూ కుటుంబాల బంధాలు ఒకరికి ఒకరు గుర్తు చేసుకుంటూ పాత జ్ఞాపకాలు గుర్తు చేసుకున్నారు. ఈసందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ..గ్రామస్థులందరూ ఒక కుటుంబంలో కలిసి మెలసి ఒక బలగంలా ఉండాలని తెలిపారు. సినిమా ప్రదర్శన ఏర్పాటు నిర్వాహణకు సహకరించిన వారికి ఆకుల సుభాష్ తెలిపారు. ఈకార్యక్రమానికి సహకరించిన మాట్ల ప్రేమ్ కుమార్, రౌతు అశోక్, మంతుర్తి భద్రయ్యలకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తాం

**-తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ**

*గణపురం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*



విద్యుత్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్లడం తప్పతదని తెలంగాణ స్టేట్ పవర్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ తెలిపింది. టిపిస్పీఈజేసీ ఆధ్వర్యంలో ఏఎస్ఆర్ గార్డెన్ భూపాలపల్లిలో విద్యుత్ ఉద్యోగుల 8వ సన్నాహక సమావేశంను నిర్వహించారు. సమావేశంలో యూనియన్ నాయకులు మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు వెంటనే స్పందించి విద్యుత్ ఉద్యోగులకు సంబంధించి వేతన సవరణ2022, 1999నుండి 2004వరకు నియమితులైన ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వంలో అమలు చేస్తున్నట్లుగా పాత ఫెన్షన్ అమలు చేయాలని, ఆర్టిజన్స్ యొక్క సమస్యలు పరిష్కరించాలని ఛైర్మన్ సాయిబాబు, కన్వీనర్ రత్నాకర్ రావు, కో-ఛైర్మన్ శ్రీధర్, కో-కన్వీనర్ బిసి రెడ్డి, వైస్ ఛైర్మన్స్ అనిల్ కుమార్, వజీర్ కోరారు. రాష్ట్ర జేఏసీ సుధాకర్, రత్నం రావు, శ్రీధర్, శ్రీనివాస్, అనిల్, రాధాకృష్ణ, ఈశ్వరరావు, సదానందం, సంతోష్, యూనియన్ నాయకులు, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ప్రారంభోత్సవానికి సిద్ధం

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ*

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం ప్రారంభానికి సిద్ధమైంది.హైదరాబాద్ నడిబొడ్డున వాస్సేన్‌సాగర్ తీరంలో విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని అట్టహాసంగా నిర్వహించేందుకు ప్రభుత్వ యంత్రాంగం కసరత్తు చేస్తోంది.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన ఈ విగ్రహం దేశంతో ఇప్పటివరకు ఉన్న అంబేద్కర్ విగ్రహాల్లోకెల్లా ఎత్తయినది ఖ్యాతి గడించబోతుంది.125 అడుగుల నిలవెత్తు లోహ విగ్రహాన్ని ఈ నెల 14న అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఆవిష్కరించనున్నారు. ఉప ముఖ్యమంత్రి యం.ఎల్.సి కడియం శ్రీహరి తదితరులు వీక్షించారు.

## సత్యగ్రహ దీక్ష బహిరంగ సభను విజయవంతం చేయాలి

*రాయపర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

నేడు మంచిర్యాల జిల్లాలో సీఎల్పీ నేత బట్టి విక్రమార్క చేపట్టిన సత్యగహ దీక్ష బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఎస్సీ విభాగం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరుకుడు వెంకటయ్య కార్యకర్తలకు గురువారం వర్దన్నపేట నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన సత్యాగ్రహ దీక్ష బహిరంగ సభకు వర్దన్నపేట నియోజకవర్గంలోని కాంగ్రెస్



పార్టీ ముఖ్య కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. దివంగత మాజీ ముఖ్యమంత్రి డా. వైయస్ రాజశేఖర్‌రెడ్డి డి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో రెండు సార్లు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం జరిగింది. నేడు కూడా పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి సీఎల్పీ నాయకులు బట్ట విక్రమార్కల ఆధ్వర్యంలో 2023లో కాంగ్రెస్ ప్రభుత్వం రావడం ఖాయమని అన్నారు. ఈ కార్యక్రమంలో వర్దన్నపేట కౌన్సిలర్ సమ్మెట సుధీర్, కిసాన్ సెల్ మండల అద్యక్షులు గుజా రవీందర్‌రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల నాయకులు ఎర్ర శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, వడ్లకొండ ఎల్లగౌడ్, బంగారు సదానందం తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ వార్మింగ్ను అరికట్టడం ప్రతి ఒక్కరీ బాధ్యత

**-ఎస్ వరల్డ్ సందీప్ చౌదరి**

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ*

వాతావరణ మార్పు మానవ జాతికి ముప్పు సంభవిస్తుందని సేవ్ ఎర్త్ కార్యకర్త ఎస్ వరల్డ్ సందీప్ చౌదరి వరంగల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అన్నారు.ఈ నేపథ్యంలోనే గ్లోబల్ వార్మింగ్ను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అనే ప్రచారాన్ని ప్రారంభించినట్లు తెలిపారు.ఇందుకోసం ప్రతి ఒక్కరి భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు.శాస్త్రవేత్తల అభిప్రాయం ప్రకారం గ్లోబల్ వార్మింగ్ అనేది భయంకరమైన సమస్య అని,ఈ సమస్యను పరిష్కరించకపోతే 2040 నాటికి భూమి అంతరించిపోతుందన్నారు.వాతావరనంలో ఏర్పడుతున్న మార్పుల వల్ల మానవ జాతి ప్రమాదంలో పడే పరిస్థితి ఏర్పడుతుందన్నారు.ఈ విషయంలో ప్రభుత్వం అనేక సమావేశాలు నిర్వహించినా, వాగ్దానాలు చేసినా ఇంతవరకు ఎలాంటి ఖచ్చితమైన ఫలితాలు రాకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు.ప్రధానంగా కార్బన్ వాడకాన్ని తగ్గించడంలోనైనా కృషి చేయాలన్నారు. వాణిజ్య నిర్మాణాలకు సంబంధించిన కార్బన్ నివారించే గాజుతో కూడిన ఉత్పత్తులను సేవ్ ఎర్త్ మిషన్ కార్యక్రమంలో భాగంగా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు.

## నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి

**-బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్**

*గణపురం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

బిజేపి పిలుపు మేరకు ఈనెల 15న వరంగల్ నిరుద్యోగ మార్చ్ కార్యక్రమం విజయవంతం చేయాలని బిజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మంద మహేష్ పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. పేపర్ లీకు సంఘటనకు బాధ్యులైన మంత్రి కేటిఆర్‌ను భర్తరఫ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.

## మృతురాలి కుటుంబానికి కాంగ్రెస్ వార్డు సభ్యుల చేయూత

*గణపురం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

మండల కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు ఆరుముల్ల ఎల్లస్వామి తల్లి కొమురమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ వార్డు సభ్యులు క్వింటా బియ్యంను గురువారం అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి కృష్ణ, మండల అశోక్, మామిళ్ల మల్లేష్ యాదవ్, దుగ్యాల వాణి-లక్ష్మణరావు, గంధం ఓదాకర్, మోటం రాజేష్, కాంగ్రెస్ పార్టీ సీనీయర్ నాయకులు దూడపాక దుర్గయ్య, గణపురం యూత్ అధ్యక్షుడు దూడపాక పున్నం, తదితరులు పాల్గొన్నారు.




## తూర్పులో బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనానికి ఆహ్వానం



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 12, 22, 23, 24, 25, 26, 27, 28వ డివిజన్లలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్లకుంట్ల చంద్రశేఖర్‌రావు సూచనల మేరకు తూర్పు శాసన సభ్యులు నన్నపునేని నరేందర్ ఆదేశానుసారం ఈ నెల 12 నుండి 17 వరకు జరుగుతున్న బొట్టు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక డివిజన్ కార్పొరేటర్లు ఇంచార్జిలు స్వయంగా కార్యకర్తల ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారికి ఆత్మీయ సమ్మేళన ఆహ్వాన పత్రికను అందించడం జరుగుతున్నది. ఇందులో భాగంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ కార్యకర్తలే పార్టీకి బలమని విశ్వసిస్తూ దేశ, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని బిఆర్ఎస్ పార్టీని మరింత బలోపేతం చేయాలనే సదుద్దేశంతో ఆత్మీయ సమ్మేళనాలు ఏర్పాటు చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ సందర్భంగా డివిజన్ల కార్పొరేటర్లు కార్యకర్తల స్థితిగతులను కష్టసుఖాలను పాలుపంచుకోవడం అలాగే ఎంతో కాలంగా పార్టీని నమ్ముకొని పార్టీ కోసం అహర్నిషలు శ్రమిస్తున్న కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల్లో ఎక్కువ శాతం కూలీ. నాలి చేసుకునే కార్మికులే ఉన్నారని వారంతా కూడా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలకు అర్హులన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ గందె కల్పన, నవీన్, చింతాకుల అనిల్, కావటి కవిత, బాలిన సురేష్, ఆకుతోట తేజస్విని, శిరీష్, బసవరాజు శిరీష్, శ్రీమాన్, ఇంచార్జులు మావురపు గీత విజయభాస్కర్‌రెడ్డి, యెలుగం సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు నీలం రాజ్‌కిషోర్, చింతాకుల సునీల్, గోరంట్ల మనోహన్, ఎలకంటి సతీష్‌కుమార్, డివిజన్ల అద్యక్షులు ముఖ్య కార్యకర్తలు,పాల్గొన్నారు.

## భారతదేశంలో ప్రతి పౌరుడు జ్ఞానవంతుడే

**.రానున్నరోజుల్లో భారతదేశం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది**

**..డిజిటల్ కౌన్సిల్ సమావేశంలో బిజెపి నాయకులు మురళీధర్ రావు**

ఎల్కతుర్తి ప్రభాతవార్త ఎప్రిల్ 13:

రాబోయే రోజుల్లో భారతదేశం పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చెందుతుందని దేశంలోని ప్రతి పౌరుడు జ్ఞానవంతుడేనని డిజిటల్ కౌన్సిల్ సమావేశంలో బిజెపి నాయకులు మురళీధర్ రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన డిజిటల్ కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం ఆయన కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ భారతదేశంలో విభిన్న జాతులు, విభిన్న కులాలు కలిగిన అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమని అన్నారు. భారతదేశం వేయ్యేల్ల నుండి మతాలు పరివర్తనం చెందుతుందని దాదాపు మూడు వందల సంవత్సరాలు ముస్లింలు దేశాన్ని పరిపాలించిన భారతీయులను హింసించినా చరిత్రలో ఎక్కడా రాయబడలేదని ముస్లింల అరాచకాలు చేసిన చరిత్ర కళ్లకు కట్టినట్లు ఇప్పటికీ కనిసిస్తూనే ఉందని అన్నారు. దేవాలయాల గురించి వాటి అభివృద్ధి గురించి మాట్లాడితే హందూ వాదులు అని బదునామ్ చేస్తున్నారని రాబోయే రోజుల్లో రాష్ట్ర చరిత్రను మారుస్తామని భారతదేశ చిరిత్ర ఎక్కబోతుందని అన్నారు. అనంతరం సీనియర్ జర్నలిస్టులు దేవిక రెడ్డి, సాయికృష్ణలు భారతదేశ రాజకీయ చరిత్ర అంగ్లేయుల పాలన విషయాలపై తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హన్మకోండ మాజీ ఎమ్మెల్యే మార్నేని ధర్మారావు, వర్ధన్నపేట ఇంచార్జి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి, గుర్రాల లక్ష్మారెడ్డి, పృధ్వీరాజ్, బొమ్మ శ్రీరాం చక్రవర్తి, చిన్నపరెడ్డి సురేందర్ రెడ్డి, సత్యనారాయణ, ప్రకాష్ రెడ్డి, శ్రీనివాస్, జనగాం రంజిత్, ఎర్రగొల్ల శ్రీనివాస్, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథకాలే టిఆర్ఎస్ పార్టీనీ గెలిపిస్తాయి



ఎల్కతుర్తి, ప్రభాతవార్త ఎప్రిల్ 13:

మండల కేంద్రలోని కోతులనడుమ వివిధ గ్రామాల బి.అర్.ఎస్ పార్టీ కార్యకర్తలు అధ్యక్షులు సర్పంచులు ఎంపీటీసీలతో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంకు ఎమ్మెల్యే సతీష్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎయ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో వృద్ధాప్య పింఛన్లు, రైతు బీమా, రైతు బంధు, మిషన్ భగీరథ, ఇలాంటి సంక్షేమ పథకాలు మూడోసారి ఓటర్ మహానుభావులు గెలిపిస్తారని అన్నారు. ప్రతి ఒక్క కార్యకర్త అంకితత భావంతో తెలంగాణ కోసం పాటుపడాలని ప్రతి ఒక్కరు సైనికుల్లాగా పని చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్మన్ డా.మారపల్లి సుధీర్ కుమార్, ఎంపీపీ మేకల స్వప్న. వైస్ ఎం.పి.పి తంగడ నగేష్, సింగిల్ విండో చైర్మెన్ శ్రీపతి రవీందర్ గౌడ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, ఏల్తూరి స్వామి, రాష్ట్ర నాయకులు గొల్లే మహేందర్, ఎంపీటీసీల పోరం మండల అర్యక్షులు కడారి రాజు, ఎంపీటీసీ చేవూల కొముంయ్య, వివిధ సర్పంచులు, ఎంపిటిసిలుహాజరయ్యారు.

## నెరవేరుస్తున్న గుడిసెవాసుల పట్టాల కళ

**- గుడిసెవాసుల కోసం ఉచిత మీసేవా సెంటర్లు**

**- తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని పలు డివిజన్లలోని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ ఆధ్వర్యంలో జీవో 58, 59 అమలుకై గుడిసెవాసుల కోసం మొట్టమొదటి ఉచిత దరఖాస్తు సెంటర్‌ను స్థానిక కార్పొరేటర్లతో ప్రారంభించిన ఎమ్మెల్యే నరేందర్. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు కార్పొరేటర్లు కావటి కవిత, రాజుయాదవ్, సురేష్‌కుమార్, జోషి, భోగి, సువర్ణ, సురేష్, పల్లం పద్మ, రవి, సోమిశెట్టి ప్రవీణ్, డివిజన్ అధ్యక్షులు సోల రాజు, జీవో 58, 59 నిర్వాహణ బాధ్యులు మర్రి శ్రీనివాస్, ఆర్డీవో మెంబర్ గోరంట్ల మనోహర్, యూత్ నాయకులు రాజు, మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీకేఎం కళాశాలలో రక్తదాన శిబిరం

ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

అంబేద్కర్ జయంతి సందర్భంగా గురువారం సీకేఎం కళాశాలలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. శశిధర్‌రావు, లయన్స్‌క్లబ్ ప్రెసిడెంట్ రాంరెడ్డి విచ్చేసి రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి ప్రమాదంలో ప్రాణాన్ని నిలిపే గొప్ప ఆయుధమే ఈ కార్యక్రమంలో ఎన్సీసీ విద్యార్థులు, కెప్టెన్ డాక్టర్ పి.సతీష్‌కుమార్, చందా శ్రీకాంత్, ఎన్ఎస్ఎస్ దాదాపు 50మంది విద్యార్థులు, జానకి రామయ్య, నరసింహారెడ్డి, వెంకట్‌రెడ్డి, ధర్మారెడ్డి, అనిల్, బి.పున్నంచందర్, అనిత, కళాశాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బహుజన హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం



ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:

వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 13వ డివిజన్ దేశాయిపేటలో బహుజన హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దినోత్సవం డా.బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న సమానత్వం, సామాజిక న్యాయాన్ని పేద ప్రజల అభివృద్ధే ద్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఆనాడు అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ఆర్టికల్ 3 వల్లనే సీఎం కేసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ నూతన రాష్ట్రాన్ని ఏర్పరుచుకున్నామని గుర్తు చేశారు. నేడు తెలంగాణ రాష్ట్ర సచివలయానికి రాజ్యాంగ రూపకర్త డా. బిఆర్ఎస్ అంబేద్కర్ పేరు పెట్టుకుని ఆ మహనీయుణ్ణి నిరంతరం స్మరించుకుంటున్నామన్నారు. నేడు ఆ మహనీయుని 125 అడుగుల విగ్రహాన్ని ఆవిష్కరించుకోబుతున్నామని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సురేష్‌జోషి, సోమిశెట్టి ప్రవీణ్,ఒయసిస్ విద్యాసంస్థల అధినేత పరంజ్యోతి, మర్రి శ్రీనివాస్, బముజన హక్కుల పోరాట సమితి సభ్యులు డివిజన్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భారతరత్న డా.అంబేడ్కర్ ఆశయాలు ఆదర్శప్రాయం

వరంగల్ ప్రభాతవార్త ఎప్రిల్ 13:



రాజ్యాంగ నిర్మాత భారత ౕరత్న డా.అంబేడ్కర్ ఆశయాలు నేటి యువతకు ఆథర్శప్రాయ మని వరంగల్ తూర్పు బిజెపి కంటెస్టెడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. గురువారం వరంగల్ తూర్పులో అంబేద్కర్ జయంతి సంధ్భంగా ఎస్సీ మోర్చా రాష్ట కార్యవర్గ సభ్యులు మాదాసు రాజు, బన్న ప్రభాకర్, సీనాయర్ నాయకులు పోలెపాక మార్టిన్ లూథర్ వరంగల్ జిల్లా ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో భారీ బైక్‌ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కుసుమ సతీష్ బాబు ప్రారంభించిన అనంతరం ర్యాలీతో వెల్లి అంబేడ్కర్ విగ్రహాన్ని శుద్ధీ చేసి, పాలాభిశేఖం నిర్వహించారు, ఈ సంధర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ నేటి అంబేడ్కర్ ఉత్సవాలు బావి తరాలకు గుర్తుండేలా ఎస్సీ మోర్చా విభాగంలో ఘనంగా ప్రతి సంవత్సరం నిర్వహించాలని అన్నారు. ఇలాంటి మహానుభావుల విగ్రహాలు సుంధరీకరణ కోసం కాదని వారి ఆశయాలను భావి తరాలకు అందించాలని అన్నారు. కార్యక్ర ౕమంలో వన్నాల శ్రీరాములు, ఎర్రబెల్లి ప్రధీప్‌రావు, వన్నాల వెంకటరమణ, రత్నం సతీష్ షా, బాకం హరిశంకర్, సముద్రాల పరమేశ్వర్, బైరి శ్యాం సుందర్, కనుకుంట్ల రంజిత్, ఎరుకల రఘునా రెడ్డి, ఎస్సీ మోర్చా ఉపాధ్యాక్షులు జిలకర వీరస్వామి, పోలెపాక జనార్ధన్, చింతం భాస్కర్, నలుగంటి నర్సింగం, జన్ను సబ్రహ్మణ్యం, గొలుసుల సదానందం, మాచర్ల చిన్నారావు, మాచర్ల దీన్‌దయాల్, బైరి మురళి కృష్ణ, కోమాకుల నాగరాజు, కోట సతీష్, చింతం రాజు, కొత్తపల్లి రాకుశ్, ఇనుముల అజయ్, మాచర్ల రవిందర్, పనికిల శ్రీనివాస్, సుతారి గోపి, గోవింద్ సంగ్, ఒంటెల ప్రసాద్, బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక ఉద్యమాలను జయప్రదం చేయండి

మాముసూర్ ప్రభాతవార్త ఎప్రిల్ 13:



జిల్లా సిఐటియు సామాజిక ఉద్యమాలను జయప్రదం చేయాలని జిల్లా కమటి అధ్యక్షులు మాలోతు సాగర్ అధ్యక్షతన ఎంజిఎం సర్కిల్ నుండి వరంగల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు 10కె వాక్ ఫర్ సోషల్ జస్టిస్‌కోసం పాదయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి పాల్గొని మాట్లాడుతూ ఎప్రిల్ 6నుండి 14వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహిస్తామని బిటి రణదీవే, మహాత్మజ్యోతారావు పూలే, బిఆర్ అంబేడ్కర్‌ల జయంతి ఉత్సవాలు ఎప్రిల్ మాసంలో ఘనంగా నిర్వహిస్తామని అన్నారు. అందులో బాగంగానే టెన్ కె వాక్ రన్‌ను నిర్వహంచామని బిజెపి అధికారంలోకి వచ్చిన నుండి ధలితులపై దాడులు ఎక్కువ అయ్యాయని అన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగం తీవ్ర సవాళ్లను ఎదుర్కొంటుందని ఆ రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన అవసరం భారత కార్మిక వర్గం మీద ఉందని అన్నారు. సామాజిక న్యాయం రాజ్యాంగ పరిరక్షణ ప్రజాస్వామ్య హక్కులకై కార్మిక వర్గం ప్రజలు ఐక్యంగా ఉద్యమించాలని అన్నారు. అనంతరం కలెక్టర్ కార్యాలయంలో ఎవో శ్రీకాంత్‌కు సామాజిక పాదయాత్రం బృందం వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి మహబూబ్ పాషా, జన్ను ప్రకాశ్, యాదగిరి, పాల్గొన్నారు.

## నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలి

మాముసూర్ ప్రభాతవార్త ఎప్రిల్ 13:

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 15న చేపట్టిన నిరుధ్యోగ మార్చ్‌ను విజయవంతం చేయాలని పర్కాల బిజెపి ఇంచార్జి డాక్టర్ పెసరు విజయ్ చందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం 17వ డివిజన్‌లోని వాగ్దేవి కళాశాల బొల్లికుంట దగ్గర కళాకారులతో జరిగే నిరుధ్యోగ మార్చ్‌లో అధిన సంఖ్యలో విధ్యార్థులు పాల్గొనాలని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, కిసాన్‌మోర్చా రాష్ట ఉపాధ్యాక్షులు మల్లాడి తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి గట్టికొప్పుల రాంబాబు, పాల్గొన్నారు.

# రోడ్లపై ధాన్యం ఆరపెట్టవద్దని రైతన్నలకు పోలీసుల విన్నపం

**కొడకండ్ల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** వరికోత కోసిన రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టడానికి గ్రామాల్లో అందుబాటులో ఉన్న తార్ రోడ్డుపై లేదా సీసీరోడ్డుపై లేదా జాతీయ రహదారులపై రైతులు వరిధాన్యాన్ని ఆరపెట్టడానికి ఉపయోగిస్తున్నారని అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అలా జరగకుండా రైతులు సహకరిం చాలని సీఐ విశ్వేశ్వర్ తెలిపారు. గురువారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సీఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ వరి ధాన్యం రోడ్లపై రాశులుగా పోయడం వల్ల రోడ్డుపై ప్రయాణించే ద్విచక్రవాహనదారులకు, పాదచారులకు ఇతర ప్రయాణీకులకు రోడ్డు ప్రమాదాలుజరిగే అవకాశం ఉందని, అంతేకాకుండా వరిధాన్యం ఆరబోసే కూలీలకు, రైతులకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, రైతులు రోడ్డుపైధాన్యంను ఆరపెట్టకుండా దానికిసరిపడా నిర్దేశించిన ప్రదేశం చూసుకుని కల్లాలను ఏర్పర్చుకుని ఆ స్థలం లోనే ధాన్యం ఆరబోసుకోవాల్సి ఒదిగా రైతులను కోరుతున్నట్లు తెలిపారు. గతంలో ఈరకంగా వరిధాన్యాన్ని రోడ్డుపై ఆరబోయడం వల్ల చాలా రోడ్డుప్రమాదాలు జరిగి చాలామంది వ్యక్తులు చనిపోయిన



సంఘటనలు జరిగాయని, సంబంధిత కుటుంబాలు రోడ్డునపడిన సందర్భాలు మనం గతంలో చూశామని తెలిపారు. పోలీసుల విన్నపాన్ని మన్నించి రైతులు రోడ్డుపై ధాన్యం ఆరపెట్టకుండా, ఎవరికి ఎటువంటి ఇబ్బంది, ప్రాణనష్టం జరగకుండా చూసుకుంటారని కోరుతున్నామన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ కొంరెల్లి, ఏఎస్ఐ రమేష్‌గౌడ్, సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు ధాన్యం కల్లాల్లో ఆరబోసుకోవాలి



**దేవరుప్పుల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** వరికోత కోసిన రైతులువరిధాన్యాన్ని ఆరబెట్టడానికి గ్రామాల్లో అందుబాటులో ఉన్న తార్ రోడ్డుపై లేదా సీసీరోడ్డుపై లేదా జాతీయ రహదారులపై రైతులు వరిధాన్యాన్ని ఆరపెట్టడానికి ఉపయోగిస్తున్నారని అందువల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని అలా జరగకుండా రైతులు సహకరించాలని పాలకుర్తి సీఐ విశ్వేశ్వర్, దేవరుప్పుల ఎస్ఐ రమేష్‌నాయక్ తెలిపారు. ఈసందర్భంగావారు మాట్లాడుతూ వరిధాన్యం రోడ్లపై రాశులుగా పోయడం వల్ల రోడ్డుపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు, పాదచారులకు ఇతర ప్రయాణీకులకు రోడ్డు ప్రమాదాలుజరిగే అవకాశం ఉందని, అంతేకాకుండా వరిధాన్యం ఆరబోసే కూలీలకు, రైతులకు కూడా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, రైతులు రోడ్డుపైధాన్యంను ఆరపెట్టకుండా దానికిసరిపడా నిర్దేశించిన ప్రదేశం చూసుకుని కల్లాలను ఏర్పర్చుకుని ఆ స్థలంలోనే ధాన్యం ఆరబోసుకోవాల్సి ఒదిగా రైతులను కోరుతున్నట్లు తెలిపారు. గతంలో ఈరకంగా వరిధాన్యాన్ని రోడ్డుపై ఆరబోయడం వల్ల చాలా రోడ్డుప్రమాదాలు జరిగి చాలామంది వ్యక్తులు చనిపోయిన సంఘటనలు జరిగాయని, సంబంధిత కుటుంబాలు రోడ్డునపడిన సందర్భాలు మనం గతంలో చూశామని తెలిపారు. పోలీసుల విన్నపాన్ని మన్నించి రైతులు రోడ్డుపై ధాన్యం ఆరపెట్టకుండా, ఎవరికి ఎటువంటి ఇబ్బంది, ప్రాణనష్టం జరగకుండా చూసుకుంటారని కోరుతున్నామని తెలిపారు.

## ఎంపీపీ బొమ్మిశెట్టి సరితపై అవిశ్వాస తీర్మాణం



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ పరిధిలోని చిల్పూర్ మండలం ఎంపీపీ బొమ్మిశెట్టి సరిత బాలరాజుపై అవిశ్వాస తీర్మాణం చేస్తూ ఎంపీటీసీలు స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో కృష్ణవేణికి తీర్మాణపత్రంను గురువారం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఎంపీపీ సరిత ఆమె భర్త బాలరాజు తమ అభిప్రాయాలను గౌరవించకుండా తమకు సంబంధించిన గ్రామాలలో అభివృద్ధిపనులు చేయకుండా ఎంపీపీ ఇష్టానుసారంగా ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేయడం జరిగిందన్నారు. తమకు సంబంధించిన నిధులను ఎంపీపీ వాడుకుని తమ గ్రామాల అభివృద్ధికి ఆటంకం కలిగించిందని ఆరోపించారు. మండల సర్వసభ్య సమావేశాలలో తమ అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా ఒంటెద్దు పోకడలు పోతూ నిధులను దుర్వినియోగం చేసిన ఎంపీపీ సరితను తక్షణమే మండల పరిషత్ అధ్యక్ష పదవి నుంచి తొలగించాలని వారు ఆర్డీవోను కోరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు తాళ్లపల్లి ఉమ, మారిపెల్లి లలితాదేవి, మారబోయిన అయిలమ్మ, పాశం శిరీష, కంకటి రవీందర్, సాదం నర్సింహులు, జీడిర్ఘూన్సీ, ఎన్నకూసా కుమారస్వామి, భూక్య యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంటా టీఎస్‌యుటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**పాలకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** టీఎస్ యుటీఎఫ్ వవవ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మండలకేంద్రంలో గురువారం సంఘం మండలశాఖ అధ్యక్షుడు వీరమల్ల బాబయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు హేమలత పతాకావిష్కరణ చేశారు. అనంతరం మాట్లాడుతూ పెండింగ్ డీఏలు వెంటనే విడుదల చేయాలని పీఆర్‌సీ కమిటీని ప్రకటించాలని అలాగే కోర్టు తుది తీర్పుకు లోబడి బదిలీలు ప్రమోషన్లు ఈ వేసవి సెలవులలో నిర్వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి చిక్కుడు శ్రీనివాస్, నాయకులు నర్సయ్య, వెంకట్, చిదురాల రమేష్, ప్రసాద్, వై.విజయరాణి, ఆర్.సరస్వతి, మధు,కృష్ణవేణి, వీణ, సునీత, రాంప్రసాద్, కొండయ్య, జ్రతుత, వెంకటేశ్వరరావు, కూటిగంటి శ్రీనివాస్, ఎం.రాము. ఎన్.రాము, ఆర్.రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు తరలిరావాలి

**- ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య**




**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్య అన్నారు. నేటి బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని హైదరాబాద్ నడిబొడ్డున శుక్రవారం అంబేద్కర్ 125అడుగుల ఎత్తుగల విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి నియోజకవర్గం నుంచి కార్యకర్తలు హాజరయ్యే విషయమై గురువారం స్థానిక బస్టాండ్ వద్దగల అంబేద్కర్ విగ్రహం వద్ద జిల్లా స్టాండింగ్‌కమిటీ చైర్మన్ మారపాక రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన నియోజకవర్గ స్థాయి సన్నాహక సమావేశానికి ఎమ్మెల్యే రాజయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు రూ.146.50కోట్లు ఖర్చుకావడం జరిగిందన్నారు. మొత్తం 11ఎకరాల 8గుంటల విస్తీర్ణంలో అంబేద్కర్ స్మృతివనాన్ని నిర్మిస్తూ అందులోని రెండు ఎకరాల విస్తీర్ణంలో అంబేద్కర్ 49అడుగుల పీఠం 125అడుగుల విగ్రహం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విగ్రహ ఏర్పాటుకు 791టన్నుల ఉక్కు, 96మెట్రిక్ టన్నుల ఇత్తడి ఉపయోగించి దేశీయ పరిజ్ఞానంతో నిర్మించడం జరిగిందన్నారు. నేడురాష్ట్ర రాజధాని హైదరాబాదన నడిబొడ్డన భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 125అడుగుల ఎత్తైన కాంస్య విగ్రహ ఆవిష్కరణకు నియోజకవర్గం నుంచి భారీగా తరలివెళ్లి అంబేద్కర్ జయంతి సందర్భంగా ఘనమైన నివాలులర్పిద్దామని ఎమ్మెల్యే కార్యకర్తలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గుజ్జరి రాజు, ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య, సర్పంచ్ తాటికొండ సురేష్‌కుమార్, గోవింద్ ఆనందం, ఎంపీటీసీలు సింగపురం దయాకర్, గన్ను నర్సింహులు, గుర్రంరాజు, మండల అధ్యక్షుడు మాచర్ల గణేష్, నియోజకవర్గ ఎంపీపీలు, జడ్పీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కేజీబీవీని సందర్శించిన జీసీడీవో



**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** మండలంలోని నమిలిగొండ గ్రామ శివారునగల కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ గౌసియాబేగం గురువారం సందర్శించారు. ఈసందర్భంగా విద్యాలయంలోని ఈ విద్యాసంవత్సరానికి సంబంధించిన పలు రిజిష్టర్లను పరిశీలించారు. పరీక్షలు రాస్తున్న విద్యార్థులతో మాట్లాడి పరీక్ష పేపర్ ఎలా ఉందో అడిగి తెలుసుకున్నారు. అనంతరం స్టాఫ్ మీటింగ్ ఏర్పాటు చేసి ఉపాధ్యాయ సిబ్బందికి సూచనలు చేశారు. మధ్యాహ్న భోజనం సమయంలో భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆయుష్ విభాగంనుంచి వైద్య ఆరోగ్యశాఖ తెలంగాణ ప్రభుత్వం వారు 9వ తరగతి విద్యార్థులకు అందించిన హెల్త్ కిట్స్ అలాగే రాగిలడ్డు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌రేణుక, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# 15న ఛలో వరంగల్,బీజేపీ నిరుద్యోగ మార్చ్‌ను విజయవంతం చేయండి



**పాలకుర్తి, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** ఈనెల 15న వరంగల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో జరిగే నిరుద్యోగం మార్చ్‌ను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు పెద్దగానిసోమయ్య రామ్మోహన్‌రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండలకేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో నిరుద్యోగ మార్చ్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారుమాట్లాడుతూ ఈనెల 15న వరంగల్ మహా నగరంలో నిరుద్యోగ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా నిరుద్యోగ యువత కదలిరావాలని పిలుపుని చ్చారు. టీఎస్‌పీఎస్‌సీ పేపర్ల లీకేజీపై ఉద్యమానికి బీజేపీ సిద్దమైందని, ఉద్యమ కార్యాచరణను రెడీ చేసిందన్నారు. పేపర్ల లీకేజీతో 30లక్షల మందినిరుద్యోగుల భవిష్యత్తు ప్రశ్నార్థకమైందని, నష్టపోయిన నిరుద్యోగులకు రూ. లక్షచొప్పున పరిహారం చెల్లించాలని అన్నారు. రాష్ట్ర అధ్యక్షుడు సంజయ్ నాయకత్వంలో చేపట్టే ఈ నిరుద్యోగ మార్చ్‌కు వేలాదిమంది తరలిరావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు దొంగరి మహేందర్, నాయకులు రాజశేఖర్, శ్రీమాన్ కోటేశ్వర్‌రావు, కమ్మగాని శ్రీకాంత్, ఉపేందర్, నవీన్‌రెడ్డి, రవికుమార్, నిరంజన్, సోమేశ్వర్, సంపత్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి వార్త

# అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**



**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నేడు (శుక్రవారం) డాక్టర్ బీఆర్.అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన 125అడుగుల అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం విజయవంతం చేయుటకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదేశించారు. జిల్లావ్యాప్తంగా 12బస్సులలో 600మంది ప్రతినిధులను తరలించడం జరుగుతుందని, ఇందుకోసం ప్రతీ బస్సుకు నలుగురు అధికారులు చొప్పున నియమించి సభకు హాజరయ్యే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. బస్సు బయలుదేరి ఇంటికి చేరుకునే వరు ఈసిబ్బంది వారికి అందుబాటులో ఉంటారని ప్రతినిదులకు టిఫిన్స్, భోజనం, తాగునీరు తదితర సౌకర్యాల కల్పనకోసం ఏర్పాట్లు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయుటకు అదనపు కలెక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు, డీఆర్‌డీవో, జిల్లాపంచాయతీ అధికారి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి, జిల్లా వ్యవసాయశాఖ అధికారిణి, ముఖ్యప్రణాళిక అధికారి డిపో మేనేజర్ ఆర్‌టీసీ, మున్సిపల్ కమిషనర్ జనగామ, ఏడీ మైన్స్(ఎన్‌ఐసీ) డీఈవో, ఈడీఎం తదితర సిబ్బందిని విధులు కేటాయించి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆదేశాలుజారీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

# సమ్మక్ క్యాంపు నిర్వహణపై అధికారులతో పీవో సమీక్ష

**ఏటూర్‌నాగారం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త:** గిరిజన ఆశ్రమ పాఠశాలలో సమ్మర్ క్యాంపుల నిర్వహణపై పీవో అంకిత్ గురువారం వివిధ శాఖల అధికారులు, డీడీ, డీటిడివోలు, ఏటిడివోలు, జిడిసిడివో మరియు స్పోర్ట్స్ అధికారులతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో అంకిత్ మాట్లాడుతూ మే 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు వివిధ ఆశ్రమ పాఠశాలలోని బాలురకు మహబూబాబాద్‌లోను, బాలికలకు ఏటూర్‌నాగారంలోను సమ్మర్ క్యాంపులు నిర్వహించబడుతుందన్నారు. సమ్మర్ సమిట్‌లో వివిధ జిల్లాలు ములుగు, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, భూపాలపల్లి జిల్లాలోని ఆశ్రమ పాఠశాలలో గల బాలబాలికలు ప్రతి సెంటర్‌నందు 100 మంది బాలురు మరియు 100 మంది బాలికలు పాల్గొనే విధంగా చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో కంప్యూటర్ బేసిక్స్, స్పోకెన్ ఇంగ్లీష్, ఆర్ట్ అండ్ కల్చర్, క్రాఫ్ట్స్, డ్యాన్స్, సాంగ్స్ మరియు కుట్లు, అల్లికలు, యోగా క్లాసులు నిర్వహించబడు తాయని తెలిపారు. ఈ క్యాంపులో 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు బాల, బాలికలు పాల్గొంటారని తెలిపారు. సమ్మర్ స్పోర్ట్స్ క్యాంపును కొత్తగూడలో నిర్వహించబడుతుందని దీనిలో 70 మంది బాలురు, 70 మంది బాలికలు, వివిధ ఆశ్రమ పాఠశాలల నుంచి విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో ఖో ..ఖో, కబడ్డి, అథ్లెటిక్స్, వాలీబాల్, బాస్కెట్‌బాల్, అర్చరీ, హ్యాండ్ బాల్ క్రీడలలో మే 5 వ తేదీ నుంచి 24వ తేదీ వరకు శిక్షణ ఇవ్వబడతుందని తెలిపారు. ఈ జూమ్ మీటింగ్‌లో డిడి పోచం, డిటిడివోలు ఎర్రయ్య, ప్రేమకళ, జహిరుద్దీన్, ఏటిడివోలు దేశీరామ్, భాస్కర్, ఏసిఎంఓలు, కోడి రవింధర్, వీరులాల్, జిసిడివో సుగుణ, స్పోర్ట్స్ అధికారి శ్యామలత, కిస్తు పాల్గొన్నారు.

# పెన్షన్ కాన్స్టిట్యూషనల్ రైట్ ర్యాలీని విజయవంతం చేయాలి

**నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** జడ్‌పిహెచ్‌ఎస్ మోడల్ స్కూల్ నర్సంపేట యందు జరిగిన సమావేశంలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటర్ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ టీఎస్‌సీపీఎస్‌ఈయూ నర్సంపేట బాధ్యులు శ్రీపాత శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 16న సీపీఎస్ రద్దు కాన్స్టిట్యూషనల్ రైట్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు గురువారం తెలియజేశారు. జిల్లాలోని సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులందరూ జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న ఈ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి సోనబోయిన రవిచంద్ర మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టి రాష్ట్రంలో ఉన్నటువంటి 1,70,000 సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవాలని కేంద్ర ప్రభుత్వం పిఎఫ్ఆర్‌డిఏ చట్టాన్ని రద్దు చేయాలని కోరారు. ప్రదేశం హనుమకొండ ఏకశీల పార్కు నుండి సుబేదారి వరకు ర్యాలీ నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా బాధ్యులు నీలం రమేష్, మనుగొండ రమేష్, శీలం మల్లయ్య, బానోతు



స్వామి, పూణెం సరేందర్, నాంపల్లి రాజశేకర్, బానోతు రాజు, మధసూదన్, గూగులోతు సుధాకర్, నరసింహ, వంగ సంతోష్, పి చంద్రమౌళి, స్వామినాథన్, మర్రి రాజు, గోపాల్ రావు, సురేష్, నామాల మోహన్, యాకయ్య, రాజేందర్, బొడ రమేష్, డిఆర్ జ్యోతి, అనిత, రామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూం ఇళ్ల లబ్ధిదారులకు న్యాయం చేస్తా

**-తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్**




**స్టేషన్‌ఘన్‌పూర్, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :** స్టేషన్‌ఘన్‌పూర్ మండలం కొత్తపల్లి గ్రామంలో నిరుపేదలకు రాష్ట్ర ప్రభుత్వం నిర్మించిన డబుల్‌బెడ్ రూం ఇండ్లలో ఆ గ్రామానికిచెందిన 30మంది ఇటీవల అక్రమంగా డబుల్ ఇండ్లలో చొరబడ్డారు. ఈసందర్భంగా గురువారం స్థానిక తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్ ఆ గ్రామానికి చేరుకుని అక్రమంగా ఇండ్లలోకి చొరబడడం నేరమని వారికి సూచించారు. డబుల్‌బెడ్ ఇండ్లకు దరఖాస్తు చేసుకున్న వారి స్థితిగతులను తాను స్వయంగా సర్వే చేయడంజరిగిందని తెలిపారు. గ్రామసభలో కూడా అసలైన లబ్ధిదారుల పేర్లు ప్రకటించడం జరిగిందన్నారు. తన అనుమతి లేకుండా అక్రమంగా డబుల్ బెడ్‌రూం ఇండ్లలో చొరబడడం సరికాదన్నారు. వారంలో గ్రామసభ నిర్వహించి నిజమైన లబ్ధిదారులకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వడం జరుగుతుందని తహసీల్దార్ వారికి అవగాహన కల్పించి ఇండ్లను ఖాళీ చేయించారు. కార్యక్రమంలో సీఐ రాఘవేందర్, ఆర్ఐ రవీందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

----------------------------------

0403 రైటప్: పత్రాన్ని అందిస్తున్న దృశ్యం

బిజెపితోనే సీసీలకు సముచిత న్యాయం

చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

బిజెపితోనే సీసీలకు సముచిత న్యాయం లభిస్తుందని బిజెపి అనుబంద ఓబీసీ మోర్చా డివిజన్ కోఆర్డినేటర్ మంద కార్తిక్‌గౌడ్ అన్నారు. ఈ మేరకు

# రైతులకు చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే



**నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** గత సంవత్సరం వడగండ్ల వర్షంతో నష్టపోయిన రైతులకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నష్టపరిహార చెక్కులను పంపిణి చేశారు. గురువారం నియోజకవర్గంలోని మాదన్నపేట గ్రామంలో మిర్చి, మొక్కజొన్న, ఇతరాత్ర పంటలు మొత్తం 17847 ఎకరాల్లో పంట నష్టం జరుగగా 16257 మంది రైతులు బాధితులు ఉండగా వారికి మొత్తం 8 కోట్ల 50 లక్షల రూపాయల చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి, జడ్పిటిసిలు, పిఎసిఎస్ చైర్మన్లు, మండల పార్టీ అద్యక్షులు వ్యవసాయ, ఉద్యానవనశాఖాధికారులు, రైతు సమన్వయ సమితి బాధ్యులు, క్లస్టర్, నాయకులు, ఇతర ప్రజాప్రతినిధులు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి తల్లికి బియ్యం అందజేత

**కేసముద్రం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** మండలంలోని బేరువాడ గ్రామానికి చెందిన బాణాల రామాచారి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా అతని కుటుంబ సభ్యులను సమ్మిగౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ గురువారం పరామర్శించారు. మృతుడి తల్లి ఉదయమ్మ (మూగ)కు 50 కేజీల బియ్యం అందజేసారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాబ్‌మేళాను సద్వినియోగం చేసుకోండి

**గూడూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** ఐటిడిఎ ఏటూరునాగారం వారి ఆధ్వర్యంలో ఈనెల 18న కొత్తగూడ ఎంపిడిఓ కార్యాలయంలో నిర్వహించనున్న జాబ్‌మేళాను మండలంలోని గిరిజన యువత సది ్వనియోగం చేసుకోవాలని ఎంపిడిఓ రోజారాణి కోరారు. ఐటిడిఎ ప్రాజెక్టు పరిధిలోని నిరుద్యోగ గిరిజన యువతీ యువకులకు ప్రైవేటు రంగంలో ఉదో ్యగ అవకాశాలు కల్పించేందుకు ప్రాజెక్టు అధికారి ఆధ్వర్యంలో ఈ జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పదవ తరగతి నుండి పిజి వరకు విద్యనభ్యసించి నిరుదో ్యగులుగా ఉన్న యువతీయువకులు ఈ జాబ్‌మేళా ద్వారా ప్రవేటు కంపెనీలలో ఉద్యోగావకాశాలు పొందవచ్చని తెలిపారు. మండలంలో ఆసక్తి గల గిరిజన నిరుద్యోగ అభ్యర్థులు తమ విద్యార్హతల ధృవీకరణపత్రాల ప్రతులు, బయోడేటాతో జాబ్‌మేళాకు హాజరు కావాలని ఎంపిడిఓ కోరారు.

# అభివృద్ధి పనులను నిర్లక్ష్యం చేయడం తగదు

**చెన్నారావుపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త** గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలు నిర్లక్ష్యం చేయడం తగదని జిల్లా పంచాయతీ అధికారి కల్పన అన్నారు. చెన్నారావుపేట గ్రామ పంచాయతీ గురువారం సందర్శించారు. కార్యాలయంలోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే తమ గ్రామ పరిధిలో ఉన్నటువంటి పల్లె ప్రకృతి వనం, డంపింగ్ యార్డు నర్సరీ కేంద్రాలను సందర్శించారు. కేంద్రాల నిర్వాహణ ఎలా ఉందో తెలుసుకున్నారు. పనులు లక్ష్యం వైపు చేరుకోవాలన్నారు. ఇందులో ఏమాత్రం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపివో శ్రీధర్‌రాజు, గ్రామ సర్పంచ్ కుండె మల్లయ్య, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# సింగరేణిలో టీబీజీకేఎస్ అవినీతికి గోరికడతాం

## సింగరేణిలో బిఎంఎస్ జండా ఎగురవేస్తాం



భూపాలపల్లి, ఎప్రిల్13, ప్రభాతవార్త

గని కార్మికుల కుటుంబాలకు పట్టెడు అన్నం పెట్టే సింగరేణి తల్లిని కాపాడుకుంటామని, టీబీజీకేఎస్ అవినీతికి గోరి కట్టి సింగరేణిలో బీఎంఎస్ జండాను ఎగురవేస్తామని బీఎంఎస్ భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ అప్పాని శ్రీనివాస్ అన్నారు. భూపాలపల్లి ఏరియాలోని కేటికే 5వ గని ఆవరణలో గురువారం కార్మికులను కలసి వారు ఎదుర్కోంటున్న పలు సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అప్పాని శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణిలో తెలంగాణ ఉద్యమ ముసుగులో కార్మిక వర్గాన్ని మోసం చేస్తూ 13 దశాబ్ధాల పాటు బడుగు బలహీన వర్గాలకు పట్టెడు అన్నం పెట్టే సింగరేణి సంస్థ కార్మికులను వారి కుటుంబ సభ్యులను కన్నబిడ్డల వలే వాడుకొని ఆదుకుంటున్న సంస్థను సీఎం కేసీఆర్ ప్రభుత్వం సర్వనాశనం చేస్తుందని ఆరోపించారు. స్వరాష్టంలో 35 రోజులు పాటు సమ్మె చేసి అనేక పోరాట కార్యక్రమాలు, ఆందోళన కార్యక్రమంతో సాధించుకున్న తెలంగాణలో ఇప్పుడు జరుగుతున్న వాస్తవంను కార్మిక వర్గం గుర్తించాలని, సింగరేణిలో కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న దోపిడి అవినీతి గుర్తించాలని కోరారు. తాడిచర్ల బ్లాక్‌ను సింగరేణికి అప్పగిస్తే ఎవరి బినామిగా మారిందో తెలువదా అని, కోయగూడెం బొగ్గు బ్లాకులో వేసిన టెండర్ బినామినో గుర్తించాలని, లిక్కర్ స్కామ్ అరవింద చరత్‌చంద్ర ఎవరి బినామీ అని వారికి కోయగూడెం బ్లాక్ ఎలా వచ్చాయే ప్రకటించాలని డిమాండ్ చేశారు. సింగరేణి యాజమాన్యం బొగ్గు బ్లాకుల టెండర్‌లలో పాల్గోనటానికి 5 లక్షల చొప్పున 5 టెండర్ ఫాంలను 25 లక్షలకు కొనుగోలు చేసి ఓరిస్సా టెండర్‌లలో పాల్గోని, తెలంగాణ బొగ్గు బ్లాకుల టెండర్‌లలో పాల్గోనకుండా సింగరేణికి అడ్డుపడ్డది ఎవరో సమాదానం చెప్పాలని డిమాండ్ చేశారు. వారసత్వ ఉద్యోగాల పేరుతో మెడికల్ బోర్డులో జరుగుతున్న అవినీతికి టీబీజీకేఎస్ చేతకాని తనం కాదా అని ప్రశ్నించారు. కోలిండియాలో చెల్లిస్తున్న అలవెన్స్‌లపై మాఫీ సింగరేణిలో ఎందుకు వర్తింపచేయటం లేదని అన్నారు. కోలిండియాలో కాంట్రాక్ట్ కార్మికులకు రోజుకు 935 చెల్లిస్తుండగా సింగరేణిలో మాత్రం 435 చెల్లిస్తున్నారని, ఇందుకు సింగరేణిలో శ్రమకు దోపిడి అవుతున్నది ఏవరో చెప్పాలన్నారు. సింగరేణి కార్మికుల శ్రమతో లాభాలను తీసుకువస్తుండగా ట్రాన్స్‌కో, జెన్‌కో సంస్థకు ఎందుకు బకాయిలు చెల్లించటం లేదని అన్నారు. 2002లో సింగరేణిలో జాయింట్ యాక్షన్ కమిటీ పేరుతో 17 రోజుల పాటు సమ్మె చేసి సాధించుకున్న అగ్రిమెంట్ ప్రకారం బొగ్గు వెలికితీత పనులు సింగరేణి కార్మికులతో చేపట్టాలని ఉండగా సింగరేణిలో ఎందుకు ప్రవేట్ సంస్థలకు బొగ్గు వెలికితీత పనులు కేటాయించటం జరుగుతుందని, ఈ విషయంలో టీబీజీకేఎస్ విధానం స్పష్టం చేయాలని అప్పాని శ్రీనివాస్ డిమాండ్ చేశారు. సింగరేణిలో అవినితి టీబీజీకేఎస్‌కు గోరి కట్టాలని, కార్మిక వర్గం కోసం పోరాటాలు చేస్తున్న బీఎంఎస్‌న వచ్చే ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రఘుపతిరెడ్డి, పని రమేష్, అన్నం శ్రీనివాస్, దేవేందర్, ఒదెలు తదితరులు పాల్గోన్నారు.

# మిషన్ వాత్సల్య పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా ఇంచార్జ్ సంక్షేమాధికారి టి.శైలజ

మల్హర్‌రావు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

మిషన్ వాత్సల్య పథకం ద్వారా అమలు చేస్తున్న స్పాన్సరిస్ట్ పథకానికి జిల్లాలోని అనాధ, పాక్షిర అనాధ, పేదరికం, అనారోగ్యంతో బాధపడుతున్న బాలలకు ఆర్థిక చేయుతను పొందేందుకు, విద్య, వైద్య అభివృద్ధి అవసరాల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా ఇంచార్జ్ సంక్షేమాధికారి టి.శైలజ తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతూ ఆరు సంవత్సరాలపైబడి పద్దెనిమిది సంవత్సరాలలోపు బాలలు మాత్రమే ఈపథకం ద్వారా లబ్దిపొందుటకు అర్హులని అన్నారు. స్పాన్సర్షిప్ పథకాని దరఖాస్తు చేసుకోవడానికి దరఖాస్తు ఫారంతో పాటు బాలల స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్‌ఫోర్ట్ ఫోటో, తల్లి/తండ్రి/తల్లిదండ్రుల మరణ ధృవీకరణ పత్రం, కులం, ఆదాయం, నివాసం, బ్యాంక్ ఖాతా మొదలైన వివరాలతో కూడిన దరఖాస్తు ఫారాన్ని స్థానిక అంగనవాడీ టీచర్‌కు అందజేయాలని డీడబ్ల్యుఓ తెలిపారు. దరఖాస్తు దారుల వార్షిక ఆదాయం గ్రామాలలో రూ.72వేలు, పట్టణ ప్రాంతాల్లో రూ.96వేలకు దాటకూడదని అన్నారు. ప్రభుత్వ గురుకుల పాఠశాలలు, సంక్షేమ హస్టళ్ళు, బాల సదనాల్లో ఉంటూ విద్యనభ్యసించే వారు ఈపథకం ద్వారా లబ్ది పొందుటకు అనర్హులని తెలిపారు. ఎంపికైన బాలలకు నెలకు రూ.4వేల చొప్పున అందించడం జరుగుతుందని అన్నారు. పూర్తి వివరాల కొరకు స్థానిక అంగనవాడీ టీచర్, సూపర్‌వైజర్, సీడిపిఓ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం, జిల్లా సంక్షేమాధికారి కార్యాలయాల్లో సంప్రదించాలని డిడబ్ల్యుఓ తెలిపారు.

# సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ అగ్రగామి

## -కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే గండ్ర...



టేకుమట్ల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఏర్పడ్డాక తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు భారతదేశంలోనే అగ్రగామిగా ప్రత్యేక గుర్తింపు పొందాయాని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. గురువారం టేకుమట్ల మండల కేంద్రంలోని రైతు వేదికప్రాంగణంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షులు ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే గండ్ర వెంకరమణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతున్న గత ప్రభుత్వ సహాయంలో వ్యవసాయం చేయడం దండగ అన్న విషయాన్ని పండగ చేసిన ఘనత ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు కి దక్కిందని, తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని, దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ లాంటి బృహత్తర కార్యక్రామాన్ని ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఎస్టీ బీసి మైనార్టీల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని, రైతుల కోసం నాణ్యమైన విద్యుత్ అందిస్తూ రైతులకు కావలసిన అనేక సంక్షేమ పథకాల అమలు చేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కెసిఆర్ అని ఆయన సేవలు ఎల్లవేళలా మరిచిపోకూడదని ఎమ్మెల్యే గండ్ర వెంకటమణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, జెడ్పిటిసి పులి తిరపతిరెడ్డి, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు గునిగంటి మహేందర్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సట్ల రవి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి, వైస్ ఎంపిపి పోతనవేణి ఐలయ్య, ఎంపిటిసిల ఫోరం మండలల అధ్యక్షులు సంగి రవి, ఆయా గ్రామాల సర్పంచుల ఎంపిటిసిలు మండల నాయకులు కార్యకర్తలు పాల్గోన్నారు.

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్నాగారం, ములుగు

# ప్రభుత్వ డిగ్రీ కాలేజీని తనిఖీ చేయాలి

భూపాలపల్లి, ఎప్రిల్13, ప్రభాతవార్త



భూపాలపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కాలేజీని డీఈఓ తనిఖీ చేయాలని వైఎస్సార్ టీపీ జిల్లా అద్యక్షుడు అప్పం కిషన్ డిమాండ్ చేశారు. గురువారం కాలేజీని సందర్శించిన అనంతరం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ అధికారులకు కాలేజీలో నెలకొన్న సమస్యలను వివరించారు. అనంతరం మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కాలేజిని అరకొర వసతుల మద్య నడిపించటం జరుగుతుందని, త్రాగునీరు లేకుండా పోయిందని, పూర్తి స్థాయిలో సిబ్బంది లేదని అన్నారు. ఏడు సంవత్సరాల నుండి కనీస సౌకర్యాలు కల్పించకుండా దాటవేసే దోరణితో నడిపించటం జరుగుతుందని అన్నారు. దూర ప్రాంతం నుండి వచ్చే విద్యార్థులకు హాస్టల్ సదూపాయం కల్పించాలని, ఖాళీగా ఉన్న పోస్టులకు భర్తీ చేయాలని, విధ్యార్థులకు అవసరమైన క్రీడా ప్రాంగణం లేదని, నిరంతర విద్యుత్ సరఫరా కల్పించాలని కోరారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించని పక్షంలో పోరాట ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అప్పం కిషన్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కస్తూరి రమేష్, మధుకర్‌రెడ్డి, నరేష్, క్రాంతి మోహన్, రమేష్, ప్రసాద్, నరేందర్ పాల్గోన్నారు.

# ఆదర్శ పాఠశాల ప్రవేశాలకు ఈనెల 16న పరీక్ష

భూపాలపల్లి, ఎప్రిల్13, ప్రభాతవార్త

ఆదర్శ పాఠశాలల్లో ఆరవ తరగతిలో ప్రవేశం పొందటానికి 7,8,9,10వ తరగతిలో మిగిలిన సీట్లను భర్తీ చేయటం కోసం ఈనెల 16 ఆదివారం ప్రవేశ పరీక్ష నిర్వహించటం జరుగుతుందని జిల్లా విధ్యాశాఖాధికారి ఎన్ రాంకుమార్, ప్రభుత్వ పరీక్షల నియంత్రణ అధికారి బానోతు జుమ్మునాయక్ తెలిపారు. ఉదయం ఆరవ తరగతి ప్రవేశం కోసం ఉదయం 10 నుండి 12 గంటల వరకు , 7,8,9,10వ తరగతి కొరకు మద్యాహ్నం రెండు గంటల నుండి 4 గంటల వరకు భూపాలపల్లి జిల్లాలోని ఆదర్శ పాఠశాలలైన కాటారం మండలం గంగారంలో, మల్హార్ మండలంలోని ఎడ్లపల్లిలో, మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడు, గణపురం మండల కేంద్రంలో, చిట్యాల మండల కేంద్రంలో, మొగుళ్లపల్లి మండలంలోని కొర్కిశాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించటం జరుగుతుందని వెల్లడించారు.

# క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలి

## -ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి

చిట్యాల, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



క్రికెట్ ప్రీమియర్ లీగ్ సిసిపిఎల్ జిల్లా స్థాయి క్రికెట్ పోటీలను చిట్యాల మండల కేంద్రంలో నిర్వహించడం అభినంద నీయమని క్రీడాకారులు క్రీడా స్ఫూర్తిని ప్రదర్శించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. సిసిపిఎల్ నిర్వహణ అధ్యక్షుడు చింతల మహేందర్ ఆధ్వర్యంలో గత వారం రోజుల నుంచి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటున్న సందర్శించి ఇరుజట్లకు టాస్ వేసి, బాలును బ్యాట్ కొడుతూ బ్యాటింగ్ చేసి క్రీడను ప్రారంభించారు. ఈ సందర భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ నేటితరం విద్యార్థులు యువతరం టెక్నాలజీ వైపు దూసుకెళ్తున్న ఈ తరుణంలో క్రీడాల పై ఆసక్తిని పెంపొందించేలా క్రికెట్ క్రీడా పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు ఎంపిపి దావు వినోద, జెడ్పిటిసి గొర్రె సాగర్, పిఎసిఎస్ చైర్మన్ కుంభం క్రాంతి కుమర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు నిర్వహణ కమిటి సభ్యులు పాల్గోన్నారు.

# పోతూ పోతూ కాంగ్రెస్ పట్టించు కోలేదని అనడం అన్యాయం

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

మహేశ్వరరెడ్డి పార్టీని వీడుతూ పార్టీ తనను పట్టించు కోలేదని అనడంలో వాస్తవం లేదు మహేశ్వరరెడ్డికి పార్టీ సముచిత స్థానమే కల్పించిందని కాని పోతూపోతూ అభండాలు వెయ్యడాన్ని తానుతీవ్రంగా ఖండిస్తున్నానని అల్ఇండియా కాంగ్రెస్ పార్టీ అదివాసీ వైస్ చైర్మన్ సీనియర్ అదికారప్రతినిది డాక్టర్ బెల్లయ్యనాయక్ గురువారం ఒకప్రకటనలో తెలిపారు .కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చడం కోసం చేసిన అరోపణలే అనిఅన్నారు.తెలంగాణాలో ఏఐసిసి నిర్వహించే అమలు కమిటికి చైర్మన్ బాద్యతలు ఇచ్చిందనిఎక్కడా చిన్నచూపు చూడలేదు అగౌరవపర్చలేదు. కాని తన అవసరాల కోసం



వెళ్లతున్నాడని బావిస్తున్నానని పోతే పోవచ్చు కాని కాంగ్రెస్ పార్టీని బలహీన పర్చడానికి అయన చేసిన అరోపణలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు.వచ్చెఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రావడం ఖాయని నిర్మల్‌లో కూడా గెలిచేది కాంగ్రెస్ అభ్యరియేనని తెలిపాడు.తెలంగాణ వ్యతిరేక పార్టీలో చేరడంవల్ల ఏమి ప్రయోజనం ఉండదని ఇప్పటికే చేరినవారు పశ్చాతాప పడుతున్నారని ఈయన పరిస్థితి కూడా అదేదారిలోనే ఉంటుందని, టిఆర్ఎస్‌పార్టీకూడా తెలంగాణ ప్రజలఅకాంక్షలకు వ్యతిరేకంగా పాలిస్తున్నదని అన్నారు.ఈరెండు పార్టీలను ప్రజలు దూరంపెట్టి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌కే అదికారం కట్టబెట్టుతారని తెలిపారు.దేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడటంకోసం రాహుల్ ఖర్గేలు చేస్తున్న పోరాటాలకు మద్దతుగా ప్రజలు ముందుకు సాగాలని కోరారు.

# ప్రపంచం మేధావి భీమ్‌రావ్ రామ్‌జి అంబేద్కర్

### -నేటి తరాలకే ఆయనే ఆదర్శం

మహబూబాబాద్, ఏప్రిల్13, ప్రభాతవార్త

ప్రపంచం గర్వించదగ్గ వ్యక్తి డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జి అంబేద్కర్. ఆయనో గొప్ప ఆర్థికవేత్త. గొప్ప రాజకీయ వేత్త, సామాజిక సంఘ సంస్కర్త. జీవిత చరిత్ర: డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ 1891ఏప్రిల్14న అప్పటి సెంట్రల్ ప్రావిన్సెస్‌లో సైనిక స్థావరమైన మౌ(ఇప్పటి మధ్యప్రదేశ్) అనే గ్రామంలో రాంజీ మలోజి సాక్వాల్, భీమాభాయ్ దంపతులకు 14వ సంతానంగా అంబేద్కర్ జన్మించాడు. అతని అసలు పేరు భీమ్‌రావు రాంజి అంబావడేకర్. ఇతని తండ్రి బ్రిటిష్ ఇండియన్ ఆర్మీలో సుబేదారిగా పనిచేశాడు. అతని ఆరేళ్ల వయసులోనే తల్లి మరణించింది. అంబేద్కర్ మహర్ కులంలో జన్మించినందున చిన్నతనంలోనే అంటరాని తనాన్ని ఎదుర్కొన్నాడు. పాఠశాలకు వెళితే ఇతర పిల్లలతో కలువకుండా, మాట్లాడకుండా గదిలో మూలకు కూర్చుండోబెట్టేవారు.

విద్యభ్యాసం: అంబేద్కర్ ప్రాథమిక విద్య పూర్తి అయిన తర్వాత ముంబైలోని ఎల్ఫిన్‌స్టోన్ హైస్కూల్లో చేరాడు. అంబేద్కర్ విద్యార్థిదశలో ఉపాద్యాయుడు అడిగిన ప్రశ్నకు బదులు ఇవ్వడానికి వెళ్లగా తోటి విద్యార్థులు తమ బాక్సులకు అంబేద్కర్ గాలి సోకుతుందని అలా అయితే మేము బోజనాన్ని ముట్టుకోబోమని అన్నారు. బరోడా మహరాజు శాయాజీరావ్ గైక్వాడ్ ఇచ్చిన 25రూపాయల విద్యార్థి వేతనంతో 1912లో బి.ఏ పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యారు.వెంటనే బరోడా సంస్థానంలో ఉద్యోగం లభించింది. పై చదువులు చదవాలన్న లక్ష్యంతో ఉద్యోగంలో చేరలేదు. విదేశంలో చదువు పూర్తిచేసిన తర్వాత బరోడా సంస్థానంలో పదేళ్ల పనిచేసే షరతుపై 1913లో రాజు ఆర్థిక



సహాయంతో కొలంబియా విశ్వవిద్యాలయంలో చేరాడు. అమెరికాలో చదువుకునే రోజులల్లో ఒక్క పూటే భోజనం చేస్తూ డబ్బులు మిగిలించుకొని పుస్తకాలు కొని చదివేవాడు. 1915లో ఎం.ఏ, 1916లో లండన్‌లో ఎక్కువగా లైబ్రెరిలో అన్నిదేశాల పుస్తకాలను చదివాడు. అనంతరం పిహెచ్‌డి పట్టాను పొందాడు. 1917లో అంబేద్కర్ స్వదేశం వచ్చాడు. ఒక దళితుడు అంత గొప్ప పేరుతెచ్చుకోవడం ఆనాటి అగ్రవర్ణాలకు ఆశ్చర్యాన్ని కలిగించింది. శాయాజిరావ్ సంస్థానంలో సైనిక కార్యదర్శిగా బాధ్యతలు తీసుకున్నాడు. మహారాజ సహాయంతో మూక నాయక్ అనే పక్షపత్రికకు సంపాదకత్వం వహించాడు. సాహుమహరాజు ఆర్థికసాయం చేసి అంబేద్కర్‌ను పైచదువులకై విదేశాలకు పంపించాడు. కొలంబియా విశ్వవిద్యాలయం నుండి పి.హెచ్.డి, లండన్ విశ్వవిద్యాలయం నుండి డి.ఎస్.సి పట్టాలను పొందాడు. కాని కార్యాలయాల్లో అతనిని అస్పృశ్యునిగా చూసేవారు. 1927లో అంబేద్కర్ బహిష్కృత భారతి అనే మరాఠి పక్షపత్రికను ప్రారంభించాడు. దళితులు గుడిలోకి వెళ్లేలా కృషిచేశాడు. మహాద్ చెరువులోని నీటిని త్రాగుటకు వీలులేకపోయినా అంటరానివారికి ఆచెరువులో ప్రవేశం లేకపోవడంతో అంబేద్కర్ నాయకత్వంలో వేలాదిమంది చెరువునీరు స్వీకరించారు. బడుగుబలహీన వర్గాల సంక్షేమం కోసం నిత్యం ఆలోచించేవాడు. అంబేద్కర్ జీవితంలో రాజ్యాంగాన్ని రచించడం ప్రముఖమైన ఘట్టం. రాజ్యాంగ రచన సంఘటలో నియమితులైన ఎడుగురులో ఆరుగురు వివిధ కారణాలతో దూరమవడంతో భారమంతా అంబేద్కర్ మోయాల్సి వచ్చింది. అంబేద్కర్ 1906లో జీవితభాగస్వామిగా రమాబాయిని వివాహం చేసుకున్నాడు. ఆమె 1935లో మరణించగా 1948లో డాక్టర్ శారధకబీర్‌ను వివాహం చేసుకున్నారు. అంబేద్కర్ ఆర్థికవేత్తగా, రాజకీయ నాయకునిగా, సంఘ సంస్కర్తగా అనేక విధులు నిర్వర్తించాడు. భారతదేశ మొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశాడు. దళితుల సామాజిక, రాజకీయ హక్కులు, భారతదేశ రాజ్యాంగ వ్యవస్థాపన కోసం కృషిచేశాడు. 1956లో నాగపూర్‌లో బౌద్ధమతాన్ని స్వీకరించడంతో దళితులందరు సామూహికంగా బౌద్ధమతంలోకి మార్పిడి చేసుకున్నారు. స్త్రీ,పురుషులకు సమానహక్కు, సమాన వేతనాలు ఇవ్వాలని కృషిచేశారు. అంబేద్కర్ 1956 డిసెంబర్ 6న తన 65వ ఏటా మరణించాడు. మరణాంతరం 1990లో భారత ప్రభుత్వం భారతర్నతను ప్రకటించింది. కొలంబియా యూనవర్సిటి లో మొదటి వందమంది లో మొదటి పేరుగా అంబేద్కర్ పేరును ప్రకటించింది. ప్రపంచంలో అధికంగా విగ్రహాలు ఉన్న వ్యక్తుల్లో అంబేద్కర్ మొదటిస్థానం దక్కింది. దీంతో దేశచరిత్రలో చిరస్మరణీయ నాయకునిగా నిలిచిన నాయకుడు అంబేద్కర్. అంతటి మహోన్నత వ్యక్తిని స్మరించుకునేందుకు అతని జన్మదినం అయిన ఏప్రిల్ 14న తెలంగాణ రాష్ట్రంలోని హైద్రాబాద్ ట్యాంక్‌బండ్‌పై 125అడుగుల ఎత్తు గల విగ్రహాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్ ఆవిష్కరించడం జరుగుతుంది.

## పూలే, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాల పంపిణీ



మహబూబాబాద్, ఏప్రిల్13, ప్రభాతవార్త

మహాత్మజ్యోతిరావుపూలే, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ల ఆశయ సాధనకోసం ప్రతి ఒక్కరు కృషిచేయాలని సామాజిక చైతన్య వేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అన్నారు. గురువారం ఎస్టీ బాలుర వసతిగృహ వద్యార్థులకు పూలే, అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను పంపిణీ చేశారు. సమాజంలో అణగారిన వర్గాల ప్రజలలో చైతన్యాన్ని తీసుకోచ్చేందుకు పూలే, అంబేద్కర్‌లు తమ జీవితాన్ని దారపోశారన్నారు. స్వేచ్ఛ,సమానత్వం కోసం నిరంతరం కృషిచేశారన్నారు. వారి జీవిత పుస్తకాలు చదివి ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తరుణ్, సాగర్, సిద్దు, సాయి, భద్రయ్య పైండ్ల యాకయ్య, చిత్తారి సోమన్న తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు కార్యక్రమాలపై ప్రచారం చేయాలి

మహబూబాబాద్, ఏప్రిల్13, ప్రభాతవార్త



అగ్నివమాపక వారోత్స వాలను పురస్కరించుకొని చేవడుతున్న ప్రచారం భారీ ఎత్తున ఉండాలని ప్రతి ఒక్కరికి అవగాహన కలిగేలా విపత్తు కార్యక్రమాలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఈ నెల 14 నుండి 20వరకు నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల ప్రచార కరపత్రాలను కలెక్టర్ అగ్నిమాపకశాఖ అధికారులతో ఆవిష్కరించారు. గ్రామస్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేయాలని, ర్యాలీలు తీయాలని, ప్రజలందరికి ప్రమాదాలపై అవగాహన పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫైర్ అధికారి నాగేశ్వర్‌రావు, ఫైర్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## ఛలో వరంగల్ పోస్టర్ అవిష్కరణ



ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

టిఎస్‌పిఎస్‌సి ప్రశ్నాపత్రాల లీకేజీపై ఈ నెల 15న వరంగల్‌లో నిరుద్యోగ మార్చ్‌ను బిజెపి నిర్వహిస్తున్నది. ఈ నిరసన సభను విజయవంతం చేయడం కోసం గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో చలో వరంగల్ పోస్టర్‌ను బిజెపి నాయకులు అవిష్కరించారు.ఈ కార్యక్రమంలోబిజెపి జిల్లా అద్యక్షుడు రామచందర్‌రావు,వల్లపు వెంకటేశ్వర్లు,చీకటి మహేష్,శ్యాం సుందర్ శర్మ,మోసంగి మురళీ, పల్లెసందీప్ ,ప్రేమ్‌రాయుడు, హిందుబారతి,దారా, పాల్గోన్నారు.

## రైతులు సద్వినియోగం చేసుకోవాలి



మరిపెడ, ఏప్రిల్13, ప్రభాతవార్త

గొల్లకురుమలు గొర్రెల పెంపకం పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ మాలోతు రమేష్ కోరారు. గురువారం మండలంలోని చిల్లంచర్ల గ్రామంలో స్థానిక సర్పంచ్ నూరాజన్‌బేగం అధ్యక్షతన రెండవ విడత గొర్రెల పెంపకం దారులకు, లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 20మేకలు, ఒక పోటేలు పంపిణీ చేస్తామన్నారు. వీటి విలువ రూ.1.75,000 ఉంటుందని అందులో 75శాతం సబ్సిడి ఉంటుందన్నారు. లబ్ధిదారుని వాటా 25శాతం చెల్లించాలన్నారు. రూ.43750 ఆర్‌టిజిఎస్ ద్వారా లబ్ధిదారులకు కేటాయించిన ఐడి నెంబర్ ద్వారా జిల్లా కలెక్టర్ ఖాతాలో జమచేయాలన్నారు. ఒక సంవత్సరం పాటు గొర్రెలకు ఇన్సూరెన్స్ చేయడం జరుగుతుందన్నారు. రవాణా, దాన ఖర్చులు ఉంటాయని రైతులకు తెలిపారు. ఈ సమావేశంలో కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వ్యవహరించాలి



మరిపెడ, ఏప్రిల్13, ప్రభాతవార్త

పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ చట్టాలపై ప్రజలకు నమ్మకం కలిగించేలా వ్యవహరించాలని మహబూబాబాద్ ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. గురువారం మున్సిపాలిటీ కేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులను, స్టేషన్ పరిసరాలను, సిబ్బంది విదులను, సర్వీస్‌బుక్కు, వాహనాల పార్కింగ్ ప్రదేశాన్ని, రిసెప్షన్, స్టేషన్ రైటర్, రెస్ట్‌రూప్, లాకప్‌రూమ్‌ను ఆకస్మికంగా తనిఖీచేశారు. ముందుగా స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌లో ఆహ్లాదకరమైన వాతావరణం ఉండేలా మొక్కలు పెంచాలన్నారు. డయల్100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని సమస్యను పరిష్కరించాలన్నారు. తరుచూ గ్రామాలల్లో సందర్శిస్తూ సైబర్‌నేరాలపై, బాల్యవివాహాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూరు డిఎస్పి రఘు, మరిపెడ సిఐ ఎన్.సాగర్, ఎస్సైలు పవన్‌కుమార్, పి.మోగిలి, ఝాన్సీ, చంద్రకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# డోర్నకల్‌లో బీఆర్ఎస్ జెండా ఎగురవేస్తాం..

**- ఎంపి మాలోతు కవిత**

దంతాలపల్లి, ఏప్రిల్13, ప్రభాతవార్త



డోర్నకల్ నియోజకవర్గంలో రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో బిఆర్ఎస్ జెండాను ఎగురవేస్తామని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యురాలు మాలోతు కవిత అన్నారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటుచేసిన బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆమె పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ చేస్తున్న అభివృద్ధి పథకాలు తెలంగాణ ప్రజలకు ఎంతగానో దోహదపడుతున్నాయన్నారు. అందుకు ప్రతి కార్యకర్త గ్రామాలల్లో ప్రజలను చైతన్యపరుచాలని అన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ మాట్లాడుతూ.. గత మూడు దశాబ్దాల కాలం నుండి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తున్నానని అన్నారు. అందుకు ప్రజలందరు బీఆర్ఎస్‌ను ఆదరించాలని ఆయన కోరారు. బీఆర్ఎస్ పార్టీ జిల్లా పర్యవేక్షకులు, మాజీ ఎమ్మెల్సీ సతీష్ మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీని అడ్డుకునే నాయకుడు ఎవరు లేరని అందుకు నియోజకవర్గంలో భారీ మెజార్టీతో రెడ్యానాయక్‌ను గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్ రవిచంద్ర, జిల్లాపరిషత్ వైస్‌చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, ఎంపిపి ఒల్లాద్రి ఉమ, కోఆపరేటివ్ చైర్మన్ సంపెట రాము, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు వెంకటేష్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త




## పంటనష్ట పరిహారాన్ని అందచేయాలి

నర్సింహులపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

ఆకాల వర్షంతో పంట నష్టపోయిన వరి,మొక్కజొన్న, మామిడి పంటల రైతులకు వెంటనే నష్టపరిహారాన్ని అందచేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రామకృష్ణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని పెద్దనాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ఆకాల వర్షాలు కురిసి దాదాపు నెల రోజులు కావస్తున్న ఇంతవరకు ఏ రైతుకు పంట నష్టాన్ని అందివ్వలేదన్నారు. ముఖ్యమంత్రి కేసిఆర్ స్వయాన రైతుల పంటను పరిశీలించి ఎకరాకి రూ.10వేలు ఇస్తామని ప్రకటించారన్నారు.ముఖ్యమంత్రి కేసిఆర్ పంటలను పరిశీలించి, ప్రకటించినా ఇంతవరకు అమలు కాకపోవడం బాదాకరం అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే రైతులను నష్ట పరిహారం అందించాలని కోరారు..

## రూ.51,116 విరాళం అందజేత

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



కమాన్‌పూర్ గ్రామ బొడ్రాయి విగ్రహ ప్రతిష్ట, పోచమ్మ కొలువుకై కమాన్‌పూర్ శ్రీ ఆదివరహ స్వామి ఆలయ చైర్మన్, కమాపూర్ మాజీ ఎంపిపి ఇనగంటి ప్రేమలత జగన్నాథ రావు, బిఆర్ఎస్ నాయకులు ఇనగంటి రామారావు హిమబిందు 51,116 రూపాయలను విరాళంగా అందించారు. ఈ మేరకు గురువారం పోచమ్మ కొలువు ఉత్సవ కమిటీ వారికి అందజేశారు.

## పేదల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నేత శ్రీపాద రావు

గోదావరిఖని, ప్రభాతవార్త.



పేదల అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ శ్రీపాద రావు అని ఆలంపూర్ మాజీ ఎమ్మెల్యే ఎస్.ఎ.సంపత్ కుమార్, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాద రావు 24వ వర్ధంతిని గురువారం గోదావరిఖనిలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు శ్రీపాద రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్‌గా ఆయన చేసిన సేవలను కొనియాడుతూ వారి లక్ష్యాలను, ఆశయాలను కొనసాగించడానికి ప్రతీ ఒక్క కాంగ్రెస్ కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, నాయకులు మహంకాళి స్వామి, ఎండి.ముస్తాఫా, గాదం విజయానంద్, పెద్దెల్లి ప్రకాష్, రవి యాదవ్, తాళ్లపల్లి యుగేందర్, గట్ల రమేష్, బొమ్మక రాజేష్, తిప్పారపు శ్రీనివాస్, సింహాచం, పంజా శ్రీనివాస్, లక్ష్మణ్‌బాబు, దూళికట్ట సతీష్, కౌటం సతీష్, నాగరాజు, విజయ్, నజీం తదితరులున్నారు.

## ఆత్మీయ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

నర్సింహులపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



ఈ నెల 18న మండల కేంద్రంలో నిర్వహించే బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ఆత్మీయసమ్మేళనానికి పార్టీ కార్యకర్తలు, అనుబంధ సంఘాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మైదం దేవేందర్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.....ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే బానోతు రెడ్యానాయక్ ముఖ్య అతిథిగా విచ్చేయ్యనున్నారన్నారు. ఈ కార్యక్రమంను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ సమావేశం

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.

బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఓసిపి 3 బేస్ వర్క్ షాప్ ముఖ్య కార్యకర్తల సమావేశం గురువారం ఆర్జీ 2 యూనియన్ కార్యాలయంలో జరిగింది. బేస్ వర్క్ షాప్ కార్మికులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలపై ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు యాదగిరి సత్తయ్య సుదీర్ఘంగా చర్చించారు. సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని నాయకులకు పిలుపునిచ్చారు. హెచ్ఇఎంఎం మజ్దూర్ కేటగిరి 2 పారదర్శకంగా పదోన్నతులు కల్పించాలని, లేకపోతే ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. దోజర్ సెక్షన్ కృషి భవన్‌కు షిఫ్టింగ్ చేయడం సరైన విధానం కాదని, షెడ్ నిర్మాణం జరగాలని, డ్రింకింగ్ వాటర్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. వర్క్‌షాప్ నూతన పిట్ సెక్రటరీగా ప్రమోద్ కాషల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏరియా ఉపాధ్యక్షులు వడ్డెపల్లి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన సమావేశంలో నాయకులు మాదాసు రవీందర్, నూతి శ్రీమన్నారాయణ, బానోతు రంజిత్ కుమార్ తదితరులున్నారు.

## రోడ్డు ప్రమాద బాధితురాలికి హెల్పింగ్ హ్యాండ్స్ సహాయం

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



పాలకుర్తి మండలం కన్నాల గ్రామానికి చెందిన గసిగంటి రాజేశ్వరీ రోడ్డు ప్రమాదంలో తలకు గాయం కారణంగా మెదడులో రక్తం గడ్డ కట్టింది. చికిత్స నిమిత్తం 8లక్షల రూపాయలు ఖర్చువుతుందని వైద్యులు చెప్పారు. నిరుపేద కుటుంబానికి చెందిన ఆమె ఆర్థిక పరిస్థితిని చూసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్ రెడ్డి కిషన్ రెడ్డి హెల్పింగ్ హ్యాండ్స్ దృష్టికి తీసుకుపోయారు. హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు కలిసి జమా చేసిన 59,100 రూపాయలను కమాన్‌పూర్ ఎస్ఐ షేక్ మస్తాన్ చేతుల మీదుగా వారి కుటుంబ సభ్యులకు గురువారం అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, హెల్పింగ్ హ్యాండ్స్ అధ్యక్షులు నారగోని సతీష్, మేడగోని విజయ్, మల్యాల విజయ్, రెడ్డి చైతన్య, మల్యాల నరేష్, మిడివెల్లి రఘు, గద్దం ప్రకాష్, మేడగోని సాయి, అందె కుమార్, నారగోని ప్రశాంత్, ఆవునూరి శ్యాం తదితరులున్నారు.

## భూమి వివాదం కేసులో నలుగురిపై కేసునమోదు : ఎస్సై

నెల్లికుదురు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన రత్నపురం యాకయ్యకు చెందిన నెల్లికుదురు శివారు పట్టా భూమిలో సిపిఎం పార్టీకి చెందిన నాయకులు జెండాలు పాతారని యాకయ్య ఇచ్చిన పిర్యాదు మేరకు విచారణ జరిపి సిపిఎం పార్టీకి చెందిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు స్థానిక ఎస్సై క్రాంతి కిరణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ...కేసు నమోదు చేసిన వారిలో సిపిఎం పార్టీకి చెందిన పెరుమాండ్ల తిలక్ బాబు, ఇసంపెల్లి సైదులు, పెరుమాండ్ల పుల్లయ్య, బొల్లం ఎల్లయ్యలు ఉన్నట్లు తెలిపారు.

## కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

దంతాలపల్లి, ఏప్రిల్13, ప్రభాతవార్త



మండలంలోని ఆగాపేట గ్రామంలో గురువారం కంటివెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ సంధ్యవెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలందరు కంటి పరీక్షలు చేసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో సిఎం కేసిఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన కంటివెలుగును అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ చలపతి, వైద్యాధికారుల బృందం తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

నర్సింహులపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త

ఈ నెల 15న నిర్వహించే నిరుద్యోగ మార్చ్ కార్యక్రమం వరంగల్‌కు అధిక సంఖ్యలో తరలి రావాలని బిజెపి పార్టీ జిల్లా నాయకులు నెలకుర్తి గోవర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు.గురువారం మండలంలోని జయపురం గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....టిఎస్‌పిఎస్‌సీలో జరిగినటువంటి ప్రశ్నాపత్రాలు లీకేజీకి బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఛలో వరంగల్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి నిరుద్యోగులు తల్లితండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

సిరిసిల్ల, ప్రభాతవార్త :

ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని సిరిసిల్ల 32వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళ చక్రపాణి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్డు కౌన్సిలర్ సీమ బేగం అక్రమ్ మాట్లాడుతూ ప్రజలందరూ కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, ఆప్తమాలజిస్టు డాక్టర్ అనిల్, బిఆర్ఎస్ పార్టీ వార్డు అధ్యక్షులు చిలువేరి మురళి, కార్యదర్శి బేతి కరుణాకర్, యూత్ అధ్యక్షులు గొసికె అనిల్, వార్డు ఆఫీసర్ కపిల్, ఆర్పిలు గడ్డం లత, తడుక వినోద, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఈడి లైట్ల టవర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే

**గూడూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

మండలంలోని మట్టెవాడ గిరిజన గ్రామంలో జెడ్పీ నిధులు రూ.3.90 లక్షలతో మూడు కూడళ్ల లో ఏర్పాటు చేసిన ఎల్ఇడి ఫ్లడ్ లైట్ల టవర్లను మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గురువారం ప్రారంభించారు. మారుమూల గ్రామంలో ఎల్ఇడి టవర్లు ఏర్పాటు చేసుకోవడం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీకోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్కా లక్ష్మణ్‌రావు, సర్పంచ్ ఈసం సంధ్యసూర్యనారాయణ, పిఎసిఎస్ డైరెక్టర్ యాకుబ్‌పాషా, బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు గజ్జి యాకయ్య, గ్రామ అధ్యక్షుడు వెంకటేష్, బాషిపాక నవీన్, వెంకన్న, వీరస్వామి, శ్రీనివాస్, లింగ్య, హచ్చు, మున్న, షాబుద్దీన్, శ్రీను, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

**మృతుల కుటుంబాలకు పరామర్శ...**

మట్టెవాడ గ్రామంలో మూడు రోజుల క్రితం ట్రాక్టర్ ఢీకొట్టి మృతి చెందిన బాలుడు వాసం వర్షిత్‌కుమార్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ గురువారం పరామర్శించారు. తల్లిదండ్రులతో మాట్లాడి ఓదార్చారు. రూ.5వేల ఆర్థికసాయమందించారు. అనం తరం అదే గ్రామానికి చెందిన తీగల సాగర్‌రావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఎమ్మెల్యే ఆయన ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. మండలంలోని పాటిమీది తండాకు చెందిన ఉపసరపంచ్



దామోదర్‌రెడ్డి తండ్రి నాగిరెడ్డి, అదే గ్రామానికి చెందిన నూనావత్ హచ్చు, దారావత్ దేవులాలు మృతి చెందగా వారి కుటుంబాలను ఎమ్మెల్యే శంకర్‌నాయక్ పరామరి శ్ంచి ఆర్థికసాయమంది ంచారు. నాయ కపల్లి గ్రామానికి చెందిన తండ భద్రయ్య రెండు రోజుల క్రితం మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను కూడా ఎమ్మెల్యే పరామర్శించారు. ఈ కార్యక్రమాల్లో బిఆర్ఎస్‌పార్టీ మండల, గ్రామ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న 'బలగం' ప్రదర్శనలు

**గూడూరులో వీక్షించిన ఎమ్మెల్యే సతీమణి**



**గూడూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

తెలంగాణ సంస్కృతి, కుటుంబ ఆచారాల నేపథ్యంతో మంచి సందేశాత్మకంగా నిర్మించిన 'బలగం' సినిమా గ్రామాల్లో సందడి చేస్తున్నది. తెలంగాణ ప్రాంత ప్రజల నుండి ఆదరణ పొందుతున్న ఈ సినిమాను తమ గ్రామాల్లో కూడా ప్రజలకు చూపించాలనే ఆసక్తితో ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల వారు ముందుకొస్తున్నారు. ఈ క్రమంలో తొలుత మండలంలోని బొద్దుగొండ గ్రామంలో సర్పంచ్ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో ఈ సినిమా ప్రదర్శన చేపట్టగా ఆ తర్వాత పలు గ్రామాలలో సినిమా ప్రదర్శనకు ముందుకొస్తున్నారు. ఇందులో భాగంగా బుధవారం రాత్రి కొల్లాపురం గ్రామంలో సర్పంచ్ పిన్నింటి సుధాకర్‌రావు ఆధ్వర్యంలో గ్రామ కూడలిలో సినిమా ప్రదర్శన చేపట్టగా గూడూరులో ఎంపిటిసి-2 సభ్యురాలు నూకల రాధికసురేందర్‌ల ఆధ్వర్యంలో స్థానిక శ్రీలక్ష్మీనారాయణస్వామి దేవాలయ ప్రాంగణంలో బలగం సినిమా ప్రదర్శన ఏర్పాటు చేసారు. మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ సతీమణి సీతామహాలక్ష్మి ఈ సినిమా ప్రదర్శనను ప్రారంభించి స్థానికులతో కలిసి వీక్షించారు. గ్రామాలలో వీరంతా తమ స్వంత ఖర్చులతో బలగం సినిమా ప్రదర్శన ఏర్పాటు చేయడం గమనార్హం.

# 108 అంబులెన్స్‌లో ప్రసవం



**కొత్తగూడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

గర్భిణిని ఆసుపత్రికి తరలిస్తుండగా అంబులెన్ స్‌లోనే ప్రసవం జరిగిన సంఘటన కొత్తగూడ మండలంలో గురువారం జరిగింది. మండలంలోని బొత్తవానిగూడెంకు చెందిన గర్భిణి కల్తి శైలజ పురిటి నొప్పులతో భాధపడుతుండగా ప్రసవం కొరకు 108 అంబులెన్ స్‌లో ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేసారు. మార్గమధ్యంలోనే ఆమెకు నొప్పులు ఎక్కువ కావడంతో అంబులెన్స్ సిబ్బందే సాధారణ ప్రసవం జరిపించగా మగబిడ్డకు జన్మనిచ్చింది. తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారని అంబులెన్స్ ఇఎంటి దస్రు తెలిపారు.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి



**గూడూరు, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు అమలు చేస్తున్న సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాని న్ కొనసాగించాలని రాష్ట్ర సిపిఎస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ రవిచంద్ర డిమాండ్ చేసారు. గూడూరు ఎంపిపిఎస్‌లో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా కేంద్రంలో ఈనెల 16న సిపిఎస్ రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న పిసిఆర్ ర్యాలీకి మండలం నుండి పెద్దెత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సిపిఎస్‌ను రద్దు పరచి రాష్ట్రంలోని 1.70 లక్షల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుప త్రి నుండి అంబేడ్కర్ చౌరస్తా వరకు పిసిఆర్ ర్యాలీ ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా ర్యాలీకి సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరిం చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బత్తుల శ్రీను, గజ్జి మల్లేషం, ఈసం ఆదినారాయణ, సోమ రవి, పాక నరసయ్య, రవీందర్, స్వామినాథన్, మనోహర్, రాజు, మమత, షైనాబీ పాల్గొన్నారు.

# 19న మహ్మద్‌గౌస్ స్థూపావిష్కరణ



**కేసముద్రం, ఏప్రిల్ 13, ప్రభాతార్త**

ఎంసిపిఐయు అఖిలభారత ప్రధాన కార్యదర్శి దివంగత మహమ్మద్ గౌస్ రెండవ వర్థంతి సందర్భంగా ఈనెల 19న ఆయన స్వగ్రామం కొత్తూరులో స్థూపావిష్కరణ కార్యక్రమం, వర్థంతి సభ నిర్వహిస్తున్నట్లు ఆపార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న తెలిపారు. ఈమేరకు గురవారం కేసముద్రం అంబేడ్కర్ సెంటర్‌లో మహ్మద్‌గౌస్ వర్ధంతి, స్థూపావిష్కరణ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు. అనేక సంవత్సరాలుగా పార్టీలో పని చేసి అనేక పదవులు నిర్వహించిన గౌస్ వామపక్ష ఐక్య ఉద్యమాల నిర్మాణానికి కృషి చేసారన్నారు. బహుజనులకు రాజ్యాధికారం రావాలని నిబద్ధతతో పార్టీ నిర్మాణం గావించిన గౌస్ 2021 ఏ ప్రిల్ 19న అమరుడయ్యారన్నారు. ఆయన రెండవ వర్థంతి సందర్భంగా పార్టీ ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కొత్తూరు గ్రామంలో 51 అడుగుల స్థూపావిష్కరణతో పాటు వర్ధంతి సభ నిర్వహిస్తున్నందున పార్టీ శ్రేణులు పెద్దెత్తున తరలి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిచ్చనాయక్, దయ్యాల కుమార్, బి.శంకర్, బుగులయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

# ఆదర్శంగా నిలిచిన ఆర్టీసి కండక్టర్ రమాదేవి



**నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

ఇటీవల తన ఆర్టీసి బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికురాలికి హఠాత్తుగా గుండెపోటు రాగా ఆమెకు అన్ని సపర్యాలు చేసి హాస్పిటల్ వరకు చేరవేసి మానత్వం చాటిన నర్సంపేట డిపోకి చెందిన కండెక్టర్ అమిరిశెట్టి రమాదేవి గురువారం తన బస్సులో వరంగల్‌కు చెందిన శ్రీనివాస్ అనే ప్రయాణికుడు మరిచిపోయిన మూడు మూడు వేల రూపాయల విలువైన డెబిట్,క్రెడిట్ ఏటీఎం కార్డు డ్రైవింగ్ లైసెన్స్ అతనికి వరంగల్ బస్టాండులోని కంట్రోల్ సహాయంతో అప్పచెప్పి మరోసారి అందరికి ఆదర్శంగా నిలిచింది.

# బ్యాంకు మిత్ర హస్త లాఘవం

**భాధితుడికి డబ్బు ఇప్పించిన మేనేజర్**

**కొత్తగూడ, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

బ్యాంకు ఖాతాలో డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేయాలని వచ్చిన ఓ ఖాతాదారుడి డబ్బులను తన ఖాతాలోకి మళ్లించుకున్న ఓ బ్యాంకుమిత్ర నిర్వాహకుడు తన హస్తలాఘవాన్ని ప్రదర్శించాడు. అనుమానం వచ్చిన సదరు ఖాతాదారుడు బ్యాంకు మేనేజర్‌కు ఫిర్యాదు చేయడంతో బ్యాంకుమిత్ర బ్యాంకు ఖాతాను పరిశీలించిన మేనేజర్ అతని ఖాతా నుండి బాధితుడికి అ డబ్బులు ఇప్పించిన సంఘటన కొత్తగూడ మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. వివరాలిలా ఉన్నాయి. కొత్తగూడ మండఎదుళ్లపల్లి గ్రామానికి చెందిన మేడిద మహేష్ ఈనెల 8న తన తల్లి బ్యాంకు ఖాతా నుండి రూ.20వేలు తన ఖాతాకు బదిలీ చేయాలని ఇండియన్ బ్యాంకుకు చెందిన బ్యాంకు మి త్రను కోరాడు. ఇదే అదనుగా బ్యాంకుమిత్ర తెలివిగా రూ.10వేలు మహేష్ ఖాతాకు బదిలీ చేసి మరో రూ.10వేలు తన ఖాతాకు మళ్లించుకున్నాడు. తన ఖాతాలో రూ.20వేలకు బదులుగా రూ.10వేలే జమ కావడం, తన తల్లి ఖాతాలో రూ.20వేలు విడిపించినట్లు మెసేజ్ రావడంతో బ్యాంకు మిత్రను సంప్రదించాడు. అయితే సెలవు దినం కావడం వల్ల పూర్తి మొత్తం ట్రాన్స్‌ఫర్ కాలేదని నమ్మబలికాడు. ఇది జరిగి వారం రోజులు కావస్తున్నా తన ఖాతాలో డబ్బులు జమ కాకపోవడంతో మహేష్ నేరుగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ జ్యోతికి ఫిర్యాదు చేసాడు. దీంతో వెంటనే స్పందించిన మేనేజర్ సదరు బ్యాంకు మిత్ర ఖాతా నుండి రూ.10 వేలు మహేష్‌కు ఇప్పించారు. గతంలో ఎదుళ్లపల్లి గ్రామంలో మహిళా సంఘాల డబ్బులను కాజేసిన సంఘటన మరవకముందే మరో సంఘటన చోటు చేసుకోవడం మండలంలో చర్చనియాంశంగా మారింది.

# సోషల్ జస్టిస్ వింగ్ అధ్యక్షుడిగా రంజిత్



**కేసముద్రం, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

నేషనల్ హ్యూమన్ రైట్స్ సంస్థలోని సోషల్ జస్టిస్ వింగ్ కేసముద్రం మండలశాఖ అధ్యక్షుడిగా మండలంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన తీగల రంజిత్ నియామకమయ్యారు. ఈమేరకు జాతీయ మానవ హక్కుల సేవా సంఘం అధ్యక్షుడు మంగళంపల్లి హుసేన్ గురువారం నియామక పత్రాన్ని అందజేసారు. ప్రతి సభ్యుడు సామజిక స్పృహతో ప్రజలకు సేవలందించాలని ఆయన కోరారు. కాగా తనకు సోషల్ జస్టిస్ వింగ్‌లో అవకాశం కల్పించిన హుసేన్‌కు, కమిటి సభ్యులకు రంజిత్ కృతజ్ఞతలు తెలిపారు.

# ఈ నెల 15న జరిగే నిరుద్యోగ మార్చ్ కరపత్ర ఆవిష్కరణ

**నర్సంపేట, ఏప్రిల్ 13, ప్రభాతవార్త**

నర్సంపేట పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కన్వీనర్ వడ్డేపల్లి నరసింహారాములు ఆధ్వర్యంలో ఈ నెల 15న జరిగే నిరుద్యోగ మార్చ్‌కు తరలిరండి అనే కరప్రతాన్ని నియోజకవర్గ కన్వీనర్ ఆవిష్కరిం చారు. నిరుద్యోగ మార్చ్ డిమాండ్లు,టీఎస్పీఎస్సీ ప్రశ్నప్రతాల లీకేజీ పై నిరసన, సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి, కేటీఆర్‌ను మంత్రివర్గం నుంచి భర్తరాఫ్ చేయాలి, లీకేజీలతో నష్టపోయిన అభ్యర్థులకు 1 లక్ష నష్టపరిహారం ఇవ్వాలి,.కరప్రత ఆవిష్కరణలో పాల్గొన్న నర్సంపేట బిజెపి నాయకులు వరంగల్ జిల్లా ఎసీకస మోర్చా ప్రధాన కార్యదర్శి గుంటి వీరప్రకాష్, జిల్లా ఇస్టీ ఉపాధ్యక్షులు దుగ్యాల సమ్మయ్య, నర్సంపేట పట్టణ బిజెపి అధ్యక్షులు బాల్నే జగన్, నర్సంపేట పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శిలు కొంపెల్లి రాజేందర్, కల్వచర్ల రామాంజనేయ, గూడూరు సందీప్, రమేష్ పాండే, సింగ్,నాయకులు పాల్గొన్నారు.

# రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే సీఎం కేసిఆర్ లక్ష్యం

## - మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



*రాయపర్తి, ఏప్రిల్ 13, ప్రభాతవార్త*

రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్నదే ముఖ్యమంత్రి కేసిఆర్ లక్ష్యమని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభిశృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఈ యాసంగి పంటలు కొనుగోలు కోసం మొట్ట మొదటి సారిగా వరంగల్ జిల్లా పాలకుర్తి నియోజకవర్గం రాయపర్తి మండల కేంద్రంలోని పిఎసిఎస్ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడం జరిగిందని అన్నారు. కేసిఆర్ సీఎం అయ్యాకే ధాన్యం కొనుగోలు జరుగుతున్నదని అన్నారు. రైతుల కోసం మాత్రమే సీఎం కేసిఆర్ వేల కోట్లు ఖర్చు చేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. రైతుల పంటల కోసం ఎదరు పెట్టుబడి పెడుతున్న ప్రభుత్వం సీఎం కేసిఆర్‌దేనని, రాష్ట్రంలో ఈ యాసంగిలో 7వేల ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామని అన్నారు. గత వానా కాలంలో కోటి టన్నుల వరి ధాన్యాన్ని సేకరించడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో 24 లక్షల టన్నుల నుండి కోటి 41 లక్షల టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి పెరిగిందని రాష్ట్రంలో 3లక్షల ఎకరాల నుండి 65 లక్షల ఎకరాలకు వరి సాగు విస్తీర్ణం పెరిగిందని అన్నారు. గత ఏనిమిదేళ్లలో కోటి ఏడు లక్షల కోట్ల రూపాయలను వరి ధాన్యం సేకరణ కోసం పెట్టుబడి పెట్టడం జరిందని అన్నారు. ఈ యాసంగిలో 15 కోట్ల రూపాయలతో వరి ధాన్యం సేకరణ చేస్తున్నామని, ఈ యాసంగిలో వరి ధాన్యం మద్దతు ధరను ఏ గ్రేడ్ ధాన్యానికి రెండు వేల 60 రూపాయలు, బి గ్రేడ్ ధాన్యానికి 2వేల 40 రూపాయలు నిర్ణయించడం జరిగిందని చెప్పారు. రైతుల కోసం సీఎం కేసిరాన చేసినంత దేశంలో ఇప్పటి వరకు ఎవరు చేయడం లేదని అన్నారు. రైతులను రాజును చేయాలని సీఎం కేసిఆర్ ఆశిస్తున్నారన్నారు. అనంతరం పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా పేద ముస్లిం సోదరులకు బట్టలు పంపిణి చేశారు. ముస్లింలకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైందని అన్నారు. అల్లా ఆశిస్సులు ప్రజలందరిపై ఉండాలని అన్నారు. అనంతరం కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీవాత్స వకోట, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జట్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు మునావత్ నర్సింహానాయక్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్‌రెడ్డి, రైతు బందు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, పిఎసిఎస్ చైర్మన్ కుందూరు రామచంద్రారెడ్డి, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి బిల్లా రాధిక సుభాష్‌రెడ్డి, ఐత రాంచందర్, మార్కెట్ డైరెక్టర్ ఎండి ఉస్మాన్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఎండి. నయిమ్, ఎలమంచి శ్రీనివాస్‌రెడ్డి, బందెల బలరాజు, రామారావు, అఫ్రష్‌పాషా, ముద్రబోయిన సుధాకర్, చందు రాము, యాదవ్ అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీస్తుజ్యోతి కళాశాలలో అంబరాన్నంటిన సిల్వర్‌జూబ్లీ సంబరాలు

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ*

జనగామ జిల్లా యశ్వంతాపూర్ లోని క్రీస్తుజ్యోతి ఇంజనీరింగ్ కళాశాలలో సిల్వర్‌జూబ్లీ మెగా ఈవెంట్ సంబరాలు అంబరాన్నం టాయి. కార్యక్రమానికి బిషప్ మోస్ట్ రెవ డాక్టర్ ఉడుముల బాల సారథ్యం వహించగా ముఖ్య అతిథి గా రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హాజరై మాట్లాడుతూ 25 వసంతాలు పూర్తి చేసుకున్న క్రీస్తుజ్యోతి కళాశాల యాజమా న్యానికి అభినందనలు తెలియేశారు. కళాశాల మొదటినుంచి తమ ప్రమాణాలను మెరుగు దిద్దుకుంటూ వచ్చిందని ప్రశంసించారు. గ్రామీణ విద్యార్థులకు ప్రథమ పీఠం వేసిందని, అందుకు కృషి చేస్తు వచ్చిన కళాశాల అధ్యాపక సిబ్బందిని సహాయక సిబ్బందిని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను అభినందించారు. గౌరవ అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ తమ నియోజవర్గంలో 25వసంతాలను పూర్తి చేసుకున్న సాంకేతిక కళాశాలగా గుర్తింపు తెచ్చుకున్న ందుకు గర్వంగా ఉందని, కళాశాల అభ్యున్నతికి తమ వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయని తెలిపారు. అనంతరం కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్ మాట్లాడు తూ గ్రామీణ విద్యను ప్రోత్స హిస్తున్న సీజేఐటీఎస్ కళాశాల జనగామ జిల్లాలోని రజతోత్సవం జరుపుకుంటున్న మొట్ట మొదటి కళాశాల అని తెలిపారు. కార్పోరేట్ కళాశాలలకు ధీటుగా అదే ప్రమా ణాలతో నైపుణ్యంతో కొనసాగు తున్న సీజెఐటీఎస్‌కు రజతోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్ర




మానికి గౌరవ అతిథిగా విచ్చేసిన నిట్ వరంగల్ డైరెక్టర్ ఎన్.వి.రమణరావు మాట్లాడుతూ నిటన సీజెఐటీఎస్‌కు సాంకేతిక సంబంధాలు కళాశాల ఆరంభం నుంచి ఉన్నాయని, ఎప్పటికి ఉంటాయని కళాశాల యాజమాన్యా నికి సిబ్బందికి అభినందనలు తెలియచేశారు. జెఎన్‌టీయు రిజి స్ట్రార్ మంజూరు హుస్సేన్ ప్రశం సిస్తూ జెఎన్‌టీయు పరిధి లోగల కళాశాలలో వసంతాలుపూర్తి చేసు కున్న కళాశాలలో ఒకటిగా నిలి చేందుకు కృషిచేసిన సీజేఐటీఎస్ యాజమాన్యానికి అధ్యాపక సిబ్బందిని విద్యార్థులను కొనియాడారు. వరంగల్ డయాసిస్ బిషప్ మోస్ట్ రెవ డాక్టర్ ఉడుముల బాల మాట్లాడుతూ తమ యాజమాన్యం విద్య, వైద్య, సామాజిక సాంఘిక పరమైన సేవలకు పెట్టింది పేరని ఇందులో భాగంగానే గ్రామీణ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానం అందించాలని ఉద్దేశించి ఫాదర్ కొలంబో ఆశయానికి ఊపిరిగా నెలకొలిన కళాశాల సీజేఐటీఎస్ అని, ఈ కృషికి తమకు లభించిన ఫాదర్ కొలంబో మెమోరియల్ మెడికల్ కాలేజీ అనుమతి నిదర్శనం అని తెలిపారు. సీజేఐటీఎస్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్ అందించిన 25సంవత్సరాల కళాశాల ప్రస్థానం ఘనత, కళాశాల సాధించిన విజయాల పీపీటీ ప్రజంటేషన్ కార్యక్రమం విశేషంగా నిలిచింది. విశేషంగా కళాశాలలో 25సంవత్సరాలు సర్వీసు పూర్తి చేసుకున్న అధ్యాపకులను, విచ్చేసిన అతిథులను ఘనంగా సత్కరించారు. అతిరథ మహారథుల అభినందనలతో అధ్యాపక, సహాయ సిబ్బంది విద్యార్థులు, తల్లిదండ్రుల కోలాహాలతో సిల్వర్ జూబ్లీ ఉత్సవాలు, సాంస్కృతిక కార్యక్ర మాలు అంబరాన్నంటాయి. కార్యక్ర మంలో



కళాశాల డైరెక్టర్ ఫాదర్ టి.ఆగస్టీన్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.చంద్రశేఖర్‌రెడ్డి, కన్వీనర్ బి.స్వప్న, కోకన్వీనర్లు కరుణాకర్, ఏఎస్‌రావు, ప్రణయ్, అధ్యా పకులు, పాల్గొన్నారు.

# బిజెపి ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమం

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ*

బాబాసాహెబ్ డా.బిఆర్ అంబేద్కర్ జయంతిని గురువారం బిజెపి హన్మకొండ జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షుడు జన్ను మధు ఆధ్వర్యంలో బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమం నిర్వహించారు. బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి బిజెపి నాయకులు



మాజీ ఎమ్మెల్యే మర్తినేని ధర్మారావు మరియు జిల్లా ఎస్సీ మోర్చా నాయకులతో కలిసి పాలాభిషేకం చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సీ మోర్చా నాయకులు రాష్ట్ర నాయకులు రామిండ్ల బాబురావు, జిల్లా నాయకులు మహేందర్, వేణు, తదితరులు పాల్గొన్నారు.

# వరికొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన మంత్రి

*దేవరుప్పుల, ఏప్రిల్ 13 ప్రభాతవార్త :*



మండలంలోని ధరావత్ తండా సింగరాజుపల్లి ఐకేపీ ఆధ్వర్యంలో యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల కాలంలో ధాన్యం కొనుగోలు చేయలేదని, కేసీఆర్ సీఎం అయ్యాకే ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. రైతులకోసం మాత్రమే సీఎం వేలకోట్ల ఖర్చుచేసి ధాన్యం కొనుగోలు చేస్తున్నారని, రైతులకు పంటలకోసం ఎదురుపెట్టుబడి పెడుతున్న ప్రభుత్వం సీఎం కేసీఆర్‌ది అని తెలిపారు. ఈ యాసంగిలో వరిధాన్యం మద్దతు ధరను ఏ గ్రేడ్ ధాన్యానికి 2వేల 60రూపాయలు, బీగ్రేడ్ ధాన్యానికి 2వేల 40రూపాయలు నిర్ణయించడం జరిగిందన్నారు. రైతుల కోసం సీఎం కేసీఆర్ చేసినంత దేశంలో ఇపనపటివరకు ఎవరూ చేయడం లేదన్నారు. రైతును రాజును చేయాలనే సెం ఆశిస్తున్నారు సీఎంకు మన ప్రభుత్వానికి మనమంతా అండగా ఉండాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సిహెచన.శివలింగయ్య, అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్, డీఆర్‌డీవో పీడీ జి.రాంరెడ్డి, డీపీవో వసంత, ఎంపీపీ బస్వ సావిత్రి మల్లేశం, జడ్పీటీసీ పల్లభార్గవి సుందరంరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ లింగాల రమేష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు తీగల వైస్ ఎంపీపీ విజయ్‌కుమార్ ఈదునూరు నరసింహారెడ్డి వంగా అర్జున్, దయాకర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే అరూరి

*ప్రభాతవార్త ప్రతినిధి-హన్మకొండ*



రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు.గ్రేటర్ వరంగల్ 43వ డివిజన్ జక్కాలోద్దిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే అరూరి రమేష్ ఆవిష్కరించారు.అనంతరం ఎంపీ సంతోష్ పిలుపు మేరకు అంబేద్కర్ విగ్రహం వద్ద మొక్కను నాటారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ విశేష కృషి చేశారని తెలిపారు.న్యాయవాదిగా,ఆర్థిక శాస్త్రవేత్తగా, రాజకీయ నేతగా, సంఘసంస్కర్తగా విభిన్న పాత్రలు పోషించిన మహా నాయకుడు అంబేద్కర్ అని కొనియాడారు.అంబేద్కర్ చూపిన మార్గాన్ని అనుసరిస్తూ వారి ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని చూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్, డివిజన్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

